RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 77 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | మంగళవారం, సెప్టెంబర్, 9, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 77 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Tuesday, September,9, 2025 | PAGES : 8 RS : 4 /- |



## ట్రంప్ పాదరసం లాంటి వాడు

- ఎప్పుడు ఎలా మాట్లాడుతాడో చెప్పలేం
- ట్రాంప్ వ్యాఖ్యలపట్ల జాగ్రత్తగా ఉండాలి
- కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ సూచన

న్యూఢిల్లీ, :ట్రంప్ పాదరస స్వభావం కలిగిన వ్యక్తి అని థరూర్ కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అభివర్ణించారు. అధ్యక్షుడు, ఆయన సిబ్బంది చేసిన అవమానాలు చాలా ఉన్నాయన్నారు. భారత్, అమెరికా సంబంధాలపై ట్రంప్ సానుకూలం గా మాట్లాడగానే ప్రధాని నరేంద్రమోదీ స్పందించ డంపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని త్వరగా స్పందించినప్పటికీ, రెండు దేశాల ప్రభుత్వాలు, దౌత్యవేత్తలు చేయాల్సిన తీవ్రమైన మరమ్మతులు మిగిలే ఉన్నాయన్నారు. ట్రంప్ కొత్త స్వరాన్ని జాగ్రత్తగా స్వాగతిస్తున్నా మని తెలిపారు. భారతీయులు ఎదుర్కొన్న పరిణామాలను దృష్టిలో ఉంచుకొని ట్రంప్ వల్ల కలిగిన బాధ, అవమానాన్ని త్వరగా మర్చిపోలేమన్నారు. ప్రధాని నరేంద్రమోదీ చాలా త్వరగా స్పందించారు. సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వా మ్యం అనే ప్రాథమిక సంబంధం గురించి విదేశాంగ మంత్రి కూడా నొక్కి చెప్పారు.అది ఇప్పటికీఅలాగే ఉంది. అదే మనం ఇవ్వాల్సిన ముఖ్యమైన సందేశం. రెండు దేశాల ప్రభుత్వాలు, దౌత్యవేత్తలు కలిసి పరిష్కరించుకోవాల్సిన తీవ్రమైన అంశాలు కొన్ని ఉన్నాయని నేను భావిస్తున్నాను.



# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక

- ఎన్‌డిఎ అభ్యర్థిగా రాధాకృష్ణన్..'ఇండీ' అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి
- ఉదయం పది గంటలకు పోలింగ్ ప్రారంభం
- సాయంత్రం 5 వరకు జరుగనున్న పోలింగ్
- సాయంత్రి 6 నుంచి ఓట్ల లెక్కింపు..వెంటనే ఫలితం ప్రకటన

న్యూఢిల్లీ, : జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవికి మంగళవారం ఎన్నిక జరుగనుంది. ఈ మేరకు ఉప ఎన్నికకు సర్వం సిద్ధమైంది. పార్లమెంటు ఉభయసభల సభ్యులుగా ఉన్నవారు మంగళవారం జరిగే ఎన్నికలో ఓటేస్తారు. ఈ ఎన్నకలను తెలంగాణకు చెందిన బిఆర్‌ఎస్ బహిష్కరించింది. అలాగే ఒడిషాకు చెందిన జనతా దళ్ కూడా ఓటింగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకుంది. పాలక ఎన్‌డీఏ తరఫున మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67), విపక్ష 'ఇండీ' కూటమి నుంచి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి (79) పోటీచేస్తున్నారు.
అన్ని పార్టీల ఎంపీలూ ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. ఈ ఎన్నికకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీ రిటర్నింగ్ అధికారిగా ఉన్నారు. పార్లమెంటు-భవనంలోని వసుధలో ఎఫ్-101 గదిలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది.



## ఆ దేశాలపై మరిన్ని సుంకాలు విధిద్దాం..

అప్పుడే పుతిన్ చర్చలకొస్తాడు
ట్రంప్ సన్నిహుతుడు స్కాట్ బెసెంట్

వాషింగ్టన్: రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేసే దేశాలపై మరిన్ని సుంకాలు విధించేందుకు సిద్ధంగా ఉన్నామని అధ్యక్షుడు ట్రంప్ సన్నిహితుడు అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ అన్నారు. అప్పుడే పుతిన్ చర్చలకొస్తారని, ఈ విషయంలో ఈయూ కూడా తమతో కలిసి ముందుకు రావాలని సూచించారు. మొదటి నుంచి భారత్‌పై అక్కసును వెళ్లగక్కుతున్న బెసెంట్, ఇండియాను లక్ష్యంగా చేసుకునే ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తున్నది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ ఉక్రెయిన్‌తో యుద్ధానికి పరోక్షంగా నిధులు సమకూరుస్తున్నదని పేర్కొంటూ భారత్‌పై అమెరికా అదనంగా 25 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే.



# పార్టీ నిర్ణయంమేరకే కవిత సస్పెన్షన్

- అందరితో చర్చించిన తరవాతే కెసిఆర్ నిర్ణయం
- కాళేశ్వరం నీరు వాడుకుంటూ బద్నాం చేస్తారా
- మీడియా సమావేశంలో కెటిఆర్ విమర్శలు



హైదరాబాద్, తెలంగాణ దిశ : మాజీ ఎమ్మెల్సీ కవితను పార్టీ బిఆర్‌ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం పార్టీ అధినేత కెసిఆర్ నిర్ణయమని వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. అందరితోఓ చర్చించి తీసుకున్న నిర్ణయమని అన్నారు. సస్పెన్షన్ చేసిన తర్వాత కవిత తన ఎమ్మెల్సీ పదవికి, పార్టీ ప్రధాన సభ్యత్వానికి కూడా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయంపై కవిత సోదరుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తొలిసారిగా స్పందించారు. తెలంగాణ భవన్‌లో కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. పార్టీలో చర్చించిన తర్వాతే పార్టీ అధినేత కెసిఆర్ ఆ నిర్ణయం తీసుకున్నారని కెటిఆర్ స్పష్టం చేశారు.

## ఆత్మప్రబోధానుసారం ఓటేయండి

ఎంపిలకు జస్టిస్ సుదర్శన్ రెడ్డి వినతి

న్యూఢిల్లీ, : ఆత్మప్రబోధానుసారం ఓటేయాలని ఇండియా కూటమి తరఫున బరిలో నిలిచిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి.. పార్లమెంటు- సభ్యులను కోరారు. దేశం పట్ల ప్రేమ ఉంటే తనను ఉప రాష్ట్రపతిగా గెలిపించాలని, తాను వ్యక్తిగా మద్దతు కోరడం లేదని అన్నారు. కొన్ని దశాబ్దాల పాటు- ప్రజాసేవలో అనుభవం ఉన్న తనకు ప్రజాస్వామ్య తీరుతెన్నులు తెలుసునని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తెలిపారు.



## రేవంత్ కు లోకల్ సవాల్

హైదరాబాద్, తెలంగాణ దిశ : తెలంగాణ కాంగ్రెస్ కు స్థానిక సంస్థల ఎన్నికలు సవాల్ గా మారాయి. నిజానికి ఇరవై నెలల కాం గ్రెస్ పాలనకు ఈ ఎన్నికలు ఒక రెఫరె ండంగా చూడాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వస్తుంది. అయితే అవి ఏ మేరకు ప్రజల్లో సం తృప్తి నిచ్చాయన్నది ఈ ఎన్నికల్లో తేలనుంది. ఎందుకంటే గ్రామ స్థాయిలోనూ, పట్టణ, నగర స్థాయిలో జరిగే ఎన్నికలు కావడంతో పాటు పార్టీ గుర్తు ఉన్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు కూడా జరగనుండటం తో ఇది ఖచ్చితంగా కాంగ్రెస్ ఇరవై నెలల పరిపాలనకు రెఫరెండంగానే భావించాలి. ఎవరు అవునన్నా... కాదన్నా రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న ఈ ఎన్నికలు ప్రజల మూడ్ ను తెలియజేయనున్నాయి.

## కేంద్రం కావాలనే యూరియా కుట్రలు

**బిజెపితో బిఆర్‌ఎస్ లోపాయకారి మద్దతు**
**రైతులు ఆందోళన చెందుతున్నా కేంద్రం రాజకీయం**
**మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్**
**ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిఆర్‌ఎస్ ఎటువైపో చెప్పాలని డిమాండ్**



హైదరాబాద్, తెలంగాణ దిశ : కేంద్రప్రభుత్వం యూరియా ఇవ్వలేదని, అందుకే సమస్యలు వస్తున్నాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వల్లే యూరియా కొరత వచ్చిందని ఆరోపించారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్‌రావుకి ఎరువుల గురించి ఏమీ తెలియదని విమర్శించారు. రాంచందర్‌రావు సోయి లేకుండా మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. ఆయనకు రాజకీయ విమర్శలు తప్పా, రైతుల సమస్యలు పట్టవా? అని ప్రశ్నించారు. యూరియా కోసం ఎప్పుడైనా కేంద్ర ప్రభుత్వాన్ని అడిగారా..? అని నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డితో సహా మంత్రులు, ఎంపీలు యూరి యాపై కేంద్ర ప్రభుత్వం పెద్దలను కలసి విజ్ఞప్తి చేశారని గుర్తుచేశారు. యూరియా ఉత్పత్తి, సరఫరా కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉందని చెప్పు కొచ్చారు. సోమవారం) గాంధీభవన్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడి యాతో మాట్లాడారు. రైతు రుణమా ఫీ, సన్నవడ్లకు బోనస్ ఇవ్వడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు పాజిటివ్‌గా ఉన్నారని ఉద్ఘాటించారు. రాష్ట్రంలో యూరియా కొరత ఉందని.. దాన్ని ఆసరాగా చేసుకుని బీజేపీ, బీఆర్‌ఎస్‌లు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయని మండిపడ్డారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలో ఉత్పత్తి ఆపేశారని గుర్తుచేశారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు యూరియా కొరతకు బాధ్యత వహించాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.
యూరియా సమస్యను పరిష్కరించేందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

# అంగరంగ వైభవంగా యువసేన వినాయకుడి శోభాయాత్ర









**ఏఎస్ రావునగర్, సెప్టెంబర్ 08, (తెలంగాణ దిశ):** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని టీఎస్ఐఐసీ కాలనీలో యువసేన యూత్ అసోసియేషన్ చైర్మన్ సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వినాయకుని నిమజ్జన ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గత 11 రోజులుగా భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న గణనాథున్ని మేళ తాళాలు, భాజా భజంత్రీల మధ్య దేదిప్య మానమైన విద్యుత్తు దీపాలతో కాప్రా చెరువులో నిమజ్జనానికి తరలించారు. వివిధరాష్ట్రాల వచ్చిన కళాకారుల ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. సాయంత్రం నాలుగు గంటలకు గణనాథుని మండపం నుంచి నిమజ్జనానికి సిద్ధం చేశారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారుల నృత్యాలతో భారీ ప్రదర్శన మధ్య వీడ్కోలు పలికారు. నిమజ్జనం సందర్భంగా వివిధ రకాల ప్రదర్శనలు నిర్వహించడంతో సుమారు కిలోమీటర్లు పొడవునా శోభాయాత్ర కొనసాగింది. తొలుతగణనాధుని లడ్డూలను వేలంవేశారు. పెద్ద లడ్డును ఉగ్గిరాల మార్కండేయులు రూ.4.27లక్షలు, చిన్నలడ్డు రాహుల్ రెడ్డి 2.85లక్షలకు దక్కించుకున్నారు. యాక్టివా బైక్ లక్కీ డ్రాఆరోహి టికెట్ నెంబర్ 481దక్కింది.శోభయాత్రను తొలగించేందుకు వేలాదిమంది ప్రజలు బారులు తీరారు. గత 27 సంవత్సరాలుగా సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న యువసేన వినాయక మండపం ప్రతి ఏటా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. టిఎస్ఐఐసి కాలనీ గ్రౌండ్ లో అంగరంగ వైభవంగా వినాయక చవితి ఉత్సవాలను 11 రోజులపాటు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. యువసేన వినాయకుని దర్శించుకునేందుకు కాప్రా, ఏఎస్ రావునగర్, చర్లపల్లి, మీర్ పేట్ హౌసింగ్ బోర్డు డివిజన్ల పరిధి నుంచే కాకుండా నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా మంది గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేవలం గణనాథుని మండప నిర్మాణానికి దాదాపు 12 లక్షల రూపాయలను ఖర్చు చేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మంటపం లోనికి ప్రవేశించగానే బాల రాముడు, శివుని ప్రతిమలు భక్తులను ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. విశాలమైన గ్రౌండ్ లో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఏర్పాట్లు చేయడంలో నిర్వాహకులు సఫలీకృతమయ్యారు.సుమారు నాలుగు లక్షలతో గణనాథుని ప్రతిమను తయారు చేయించారు. నగరంలోని బాలాపూర్ గణనాథుని ప్రతిమలాగే యువసేన యూత్ అసోసియేషన్ గణనాథుని తయారు చేయించడం విశేషం. ప్రతి నిత్యం ఘనంగా వివిధ వర్గాల ప్రజలు హెూమాలు, పూజలు నిర్వహించి ప్రసాదాలు పంపిణీ చేశారు. ప్రతిరోజు వీఐపీల తాకిడితో గత 11 రోజులుగా ఉత్సవాలు కోలాహలంగా నిర్వహించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి దామోదర్ రాజనర్సింహ, స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి యువసేన యూత్ వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీలు చింతపండు నవీన్, మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, స్థానిక కార్పొరేటర్లు సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, పన్నాల దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు, పారిశ్రామిక వేత్తలు, వివిధ పార్టీల నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లా ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) నూతన కమిటీ ఎన్నిక సమావేశం



**మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 08, (తెలంగాణ దిశ) :**మేడ్చల్ జిల్లా ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) సమావేశాన్ని ఈనెల 9వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు ఏఎస్ రావునగర్లోని డాక్టర్ ఏఎస్ రావుసెం చనరీ భవన్ లో ఏర్పాటు చేసినట్లు సీనియర్ నాయకులు మెరుగు చంద్ర మోహన్ తెలిపారు. యూనియన్లకు అతీతంగా ఏర్పాటు చేస్తున్న ప్రెస్ క్లబ్‌లో మేడ్చల్ జిల్లా స్థాయి పాత్రికేయ మిత్రులందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. సమావేశంలో నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు ఆయన తెలిపారు. సభ్యులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా కొల్లి మాధవి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 08, (తెలంగాణ దిశ) :**భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా కొల్లి మాధవి నియమితులయ్యారు. సోమవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామ చందర్ రావు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గా, పార్టీ రాష్ట్ర శాఖ అధికార ప్రతినిధిగా, కార్యదర్శిగా ఆమె పని చేశారు. పార్టీకి నిబద్ధతతో సేవలందించే మాధవికి పార్టీ రాష్ట్ర కార్యవర్గ నియామకంలో సముచిత స్థానం కల్పించాలని పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిం త ఉన్నత పదవులు అధిరోహించాలని పార్టీ నాయకులు ఆకాం క్షించారు. ఆమె నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బిజెపి బాచుపల్లి అధ్యక్షుడు నరేంద్ర చౌదరి, నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు కాంగ్రెస్ నేతల శుభాకాంక్షలు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 08, (తెలంగాణ దిశ) :**తెలంగాణ పీసీసీ చీఫ్‌గా మహేష్‌కుమార్‌గౌడ్ బాధ్యతలు చేపట్టి దిగ్విజయంగా ఏడాది కాలం పూర్తిచేసుకున్న సందర్భంగా మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్‌యాదవ్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్‌కు వారు పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

అదే విధంగా మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమన్వయం చేసుకుంటూ పార్టీని విజయవంతంగా ముందుకు నడిపిస్తున్నారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ జెండా ఎగురవేస్తారని ధీమా వ్యక్తం చేసారు.

# ఆలోపతితో పాటు.. ఇతర వైద్య సేవలు




**అనంతపురం, తెలంగాణ దిశ :** ఏపీలో ఆయుష్ వైద్య సేవలను మెరుగుపరచడంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టిందని ఆరోగ్యశాఖా మంత్రి సత్య కుమార్ అన్నారు. ఆయుర్వేద, హోమియో, యూనాని, ప్రకృతి వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో భాగంగా ఆసుపత్రులను కొత్తగా ఏర్పాటుచేసేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలోనే తొలి నేచర్ క్యూర్ వైద్య కళాశాల వైజాగ్ లో రాబోతుంది. ఇందులో 2026 27 విద్యా సంవత్సరం నుంచి ప్రవేశాలు ప్రారంభం కాబోతున్నా యి. విశాఖ, కాకినాడలో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రులు సిద్ధమవు తున్నాయి. అలాగే...విశాఖ నగరంలోనే ప్రభుత్వ ఆయుర్వేద మందుల తయారీ, నాణ్యత పరీక్షల ప్రయోగ శాల కూడా రాబోతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం.. 2016?17 లో నేచర్ క్యూర్ ఆసుపత్రి (ప్రకృతి వైద్య కళాశాల), రెండు ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆసుపత్రుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ చూపుతున్న చొరవతో కాకినాడ ఆసుపత్రికి రూ.7.17 కోట్లు, విశాఖలో ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రికి రూ.4.18 కోట్లు, నేచర్ క్యూర్ వైద్య కళాశాలకు రూ.4.08 కోట్లు మంజూరయ్యా యని వైద్య శాఖ ప్రకటన రిలీజ్ చేసింది. కేంద్రం నుంచి మూడు సంవత్సరాల తరువాత నిధుల విడుదల అవుతున్నాయనీ దీనివల్ల ఆయుష్ వైద్య సేవలు మెరుగుపడుతున్నా యని మంత్రి సత్యకుమార్ అన్నారువిశాఖలోని విమ్స్ ప్రాంగణంలో రూ.16.40 కోట్లతో చేపట్టిన నేచర్ క్యూర్ వైద్య కళాశాలలో 2026?27 విద్యా సంవత్సరం నుంచి బ్యాచులర్ ఆఫ్ నాచురోపతి అండ్ యోగా సైన్సెస్ (బీఎన్వైఎస్) కోర్సులో తరగతులు ప్రారంభం కానున్నాయి. బీఎన్ వైఎస్ కోర్సులో 50 సీట్ల భర్తీకి కేంద్రం ఆమోదం తెలుపనుంది. ఈ కళాశాల పక్కనే.. రూ.14.85 కోట్ల వ్యయంతో 50 పడకలతో చేపట్టిన ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రి నిర్మాణపనులు కూడా పూర్తయ్యేదశలో ఉన్నాయి. ఈ ఆసుపత్రిలో ఆయుర్వేద, హోమియో, యూనాని వైద్య సేవలు ప్రజలకు త్వరలోనే అందుబాటులోనికి వస్తాయి. వీటి ఆధారంగా కేంద్రం అడ్మిషన్స్ కు అనుమతి ఇస్తునీది. గవర్నమెంట్ ఇన్స్టిట్యూట్ అయినందున అడ్మిషన్స్ త్వరగా స్టార్ట్ చేయడానికి వెసులుబాటు ఉంది.నేచర్ క్యూర్ వైద్య కళాశాల ఏర్పాటుకు తగ్గట్లు ప్రత్యేకంగా నేచర్ క్యూర్ ఆసుపత్రి ఏర్పాటుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 50 పడకలతో ఈ ఆసుపత్రి ఏర్పాటుపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది.

# రంగంలోకి ట్రాఫిక్ మార్షల్స్!

**హైదరాబాద్, తెలంగాణ దిశ :** హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించి, రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు హైదరాబాద్ పోలీసులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా 50 ట్రాఫిక్ పెట్రోలింగ్ బైక్‌లను, 100 మంది ట్రాఫిక్ మార్షల్స్‌ను అందుబాటులోకి తెచ్చారు. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రైవేట్ సంస్థల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు."హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్‌తరపున ట్రాఫిక్‌కు సంబంధించిన రెండు ముఖ్యమైన కార్యక్ర మాలు ప్రారంభించాం. ట్రాఫిక్ ఫోరమ్ కృషితో 100 మంది ట్రాఫిక్ మార్షల్స్‌ను, 50ట్రాఫిక్ బైక్‌లను ప్రారంభించాం. వీటన్నింటినీ ప్రైవేట్ సంస్థలు అందించాయి. ఈ బైక్‌లు ట్రాఫిక్ జామ్‌లను నియంత్రించడ ంలో చాలా ఉపయోగపడతాయి. త్వరలో మరో 500 మంది ట్రాఫిక్ మార్షల్స్‌ను, 100 బైక్‌లను తీసుకురావాలని ప్రణాళికలు రూపొందిం చాం" అని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించా రు. సీపీ సి.వి.ఆనంద్ తనఎక్స్ పోస్ట్‌లో ఈకార్యక్రమం గురించి మరిన్ని వివరాలు పంచుకున్నారు. ఈ చొరవ పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్‌మోడల్‌లో అనేక కార్పొరేట్, పౌర సంస్థల సహకారంతో చేపట్టినట్లు ఆయన తెలిపారు.తాజాగా ప్రవేశపెట్టిన పెట్రోలింగ్ బైక్‌లు (బజాజ్ అవెంజర్ 220 క్రూజ్) అధునాతన సాంకేతికతతో రూపొందించినవి. వీటిలో పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ (ఖం), జీపీఎస్ ట్రాకింగ్, డాష్‌బోర్డ్, బాడీ-వోర్న్ కెమెరాలు వంటివి ఉన్నాయి. ఈ ఫీచర్లు ట్రాఫిక్ నియంత్రణకు, నిబంధనలను సమర్థవంతంగా అమలు చేయడానికి, అత్యవసర పరిస్థితులకు త్వరగా స్పందించడానికి ట్రాఫిక్ పోలీసులకు సహాయపడతాయి. ట్రాఫిక్ మార్షల్స్‌గా విధులు నిర్వర్తించేందుకు తొలిసారిగా భారతదేశంలోనే ట్రాన్స్‌జెండర్ వ్యక్తులను కూడా నియమించారు. ఎంపికైన 100 మంది ట్రాఫిక్ మార్షల్స్‌ను నగరంలోని ప్రధాన కూడళ్లు, రద్దీగా ఉండ వీరికి15 రోజులపాటు శిక్షణ ఇచ్చారు. భవిష్యత్తులో ఈమార్షల్స్ సంఖ్యను 500కు పెం చాలని పోలీసులు ప్రణాళికలు రచించారు.

# భారీగా తగ్గనున్న సిమెంట్ ధరలు..!



**హైదరాబాద్, తెలంగాణ దిశ :** సిమెంట్‌పై ప్రస్తుతం ఉన్న 28శాతం జీఎస్టీ రేటును 18 శాతానికి తగ్గించే ప్రతిపాదన పరిశీలనలో ఉంది. ఈ తగ్గింపు నిర్మాణ రంగానికి, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఊతమిస్తుంది. వినియోగదారులకు కూడాఇళ్ల నిర్మాణం మరింత చౌకగా మారే అ వకాశం ఉంది.: వ్యక్తులు కొనుగోలు చేసే టర్మ్ ఇన్సూరెన్స్, ఆరోగ్య బీమా పాలసీలపై జీఎస్టీని సున్నాకి తగ్గించే ప్రతిపాదన కూడా కౌన్సిల్ ముందుకు రానుంది. ఈ చర్య ఆరోగ్య బీమాను ప్రోత్సహించి, దేశంలో బీమా పరిధిని పెంచేందుకు తోడ్పడుతుంది. ప్రస్తుతం మధ్యస్థం నుండి హై-ఎండ్ సెలూన్‌లపై విధించే 18శాతం జీఎస్టీని 5శాతానికి తగ్గించవ చ్చని భావిస్తున్నారు. ఈ మార్పు సాధారణ ప్రజలకు సెలూన్ సర్వీసుల ను మరింత అందుబాటులోకి తీసుకొస్తుంది ఆహార, వస్త్ర వస్తువులన్ని ంటినీ 5శాం పన్ను శ్లాబ్‌లోకి తీసుకురావాలని ప్రతిపాదించారు. ఇది ఆహార, వస్త్ర పరిశ్రమలలో వర్గీకరణ సమస్యలను తొలగించి, పన్ను విధానాన్ని మరింత సులభతరం చేస్తుంది.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారా మన్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో జీఎస్టీ వ్యవస్థను పూర్తిగా పునఃపరిశీలించే అవకాశం ఉంది. వివిధ పన్ను శ్లాబ్‌లను కేవలంరెండు ప్రధాన శ్లాబ్‌లుగా ఏకీకృతం చేయాలని కౌన్సిల్ భావిస్తోంది.కొన్ని విలాసవంతమైన వస్తువులపై 40శాతం పన్ను కొనసాగించవచ్చు.ఈ ప్రతిపాదనలు జీఎస్టీ వ్యవ స్థను సరళీకృతం చేసి, పన్ను విధానంపై ఉన్న గందరగోళాన్ని తగ్గి ంచడానికి ఉపయోగపడనున్నాయి. అయితే పశ్చిమ బెంగాల్ వంటి కొన్ని రాష్ట్రాలు40శాంపన్ను పరిమి తిని మరింత పెంచాలని కోరాయి. కానీ అధికారులు ఇదిచట్టపరమైన సవరణలను కోరుతుందని, ప్రజల్లోకితప్పుడు సంకేతాలు వెళ్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. 8ఏళ్ల క్రితంజీఎస్టీ అమల్లోకి వచ్చిన ప్పటి నుంచి పన్ను వ్యవస్థను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, వినియోగదా రులకు, ప్రభుత్వా నికి ప్రయోజనం కలిగేలా సమతుల్యం చేయడానికి ఈసమావేశం ఒకముఖ్యమైన వేదికకానుంది. ఈ నిర్ణయాలన్నీ అమలైతే, ప్రజలకు ధరల భారం తగ్గే అవకాశం ఉంది

# బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా జయశ్రీ




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 08, (తెలంగాణ దిశ) :**భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన జయశ్రీ నియమితులయ్యారు. సోమవారం రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రామచంద్రరావు ఈ మేరకు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో జయ శ్రీ రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా సేవలందించారు. తనకు రాష్ట్ర ఉపాధ్యక్ష బాధ్యతలు ఇప్పించినందుకు బిజెపి పార్టీ పెద్దలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని సంస్థగతంగా పటిష్టపరిచేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

# కష్టం ఎక్కడో మేము అక్కడ ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ..

**మందమర్రి, తెలంగాణ దిశ :** బిర్లా ఓపస్‌పెయింట్స్ మేనేజర్ భరత్ పాప లౌక్య యాంసాని పుట్టిన రోజుసందర్భంగా అనంతరం ఉపధ్యక్షుడు సుద్దాల ప్రభు దేవ్ మాట్లాడుతూ.పోగుల చిన్నయ్య దీపక్ నగర్ లో నివసిస్తూ ఉంటారు గత కొంతకాలంగా

పెరాలిసిస్ వ్యాధితో బాధపడుతుంటే కొంతమంది స్థానికులు మాప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీకి సమాచారం ఇవ్వడం జరిగిం ది. 4000/ రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. పేద ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా మా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ తర ఫున వారికి ఏదో ఒక సహాయం జరుగుతుందని ఈ సందర్భంగా తెలి యజేయడం జరిగింది.కార్యక్రమానికి సహకరించిన బిర్లా ఓపస్ మేనేజర్ భరత్ గారికీ ప్రత్యేక ధన్యవాదములు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజకుమార్, ఎండి జావిద్ పాషా, సొసైటీ నాయకులు మధుకర్,తదితరులు పాల్గొన్నారు.



# కొల్లి మాధవి నియామకం పట్ల హర్షం



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 08, (తెలంగాణ దిశ) :**బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా కొల్లి మాధవిని నియమించడం పట్ల బిజెపి బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమెకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి అహర్నిశలు పార్టీ అభివృద్ధి కోసం పార్టీ నియమ నిబంధనలను అనుగుణంగా కార్యకర్తలను గౌరవిస్తూ పార్టీ ఎదుగుదలే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కాషాయ జెండా ఎగరాలనే ధ్యేయంగా ప్రజాసేవలో మరింత విశిష్టమైన నాయకత్వ లక్షణాలు కలిగిన మాధవి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిగమించాలని ఆయన ఆకాంక్షించారు.

# సంపాదకీయం

## దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి

కేంద్ర దర్యాప్తు సంస్థలు సిబిఐ, ఇడిలను బలోపేతం చేయడంతో పాటు నిజాయితీగా పనిచేసే సంస్థలుగా తీర్చిదిద్దాల్సి ఉంది. మెరికలైన అధికారులను వీటికి కేటాయించాలి. ఎలాంటి కేసునైనా ఛేదించి ఫలితం చూపేలా తయారు చేయాలి. దేశంలో అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తించాల్సి అవసరం ఉంది. కానీ ఇప్పుడు రాజకీయ పార్టీలకు ఇడి, సిబిఐలు అంటే భయం లేకుండా పోయాయి. వీటి సమర్థతపై ఉన్న అనుమానాలే దీనికి కారణమని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ విషయంలో మోడీ ప్రభుత్వం చిత్తశుద్దిని చాటుకోవాల్సి ఉంది. కేవలం రాజకీయ కక్ష తీర్చుకునేందుకు వీటిని ఉపయోగి స్తున్నారన్న ఆరోపణల నుంచి బయటపడాలి. ఇప్పటివరకు ఏ ఒక్క కేసులోనూ నిగ్గు తేల్చిన దాఖలాలు లేవు. మద్యం కేసు కావచ్చు..ఇతర అవినీతి కేసులు కావచ్చూ..ఏవీ ముందకు సాగడం లేదు. అంతెందుకు వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసును ఆరేళ్లయినా నిగ్గు తేల్చలేదు. అందుకే దర్యాప్తు సంస్థల ప్రతిష్టను పెంచేందుకు చిత్తశుద్దితో పనిచేయాలి. ఇకపోతే ఢిల్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ విమర్శలకు పదను పెడుతున్నారు. బిజెపికి కేజ్రీవాల్ సవాళ్లు విసురుతున్నారు. ఇదే క్రమంలో ఢిల్లీ సిఎం అతిషిపైనా కేసులు తప్పకపోవచ్చన్న ప్రకటన చేశారు. బిజెపి కేసులతో లొంగదీసుకోవాలని చూస్తోందని మండిపడ్డారు. నిజానికి బిజెపి ముందు ఇప్పుడు ఢిల్లీ ఎన్నికలు తప్ప మరో ఎన్నిక లేదని చెప్పాలి. ఢిల్లీలో మరోమారు అధికారం కోసం కేజ్రీవాల్ చెమటోడుస్తున్నారు. అయితే గతంతో పోలిస్తే అంత సులభంగా విజయం దక్కక పోవచ్చు. ఆప్‌కు చెందిన అనేకులు పార్టీని వీడి బిజెపిలో చేరారు. అయితే రాజకీయ ప్రత్యర్థులను వేధించడమే లక్ష్యంగా మోడీ సర్కారు కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడానికి బరితెగిస్తోందన్న విమర్శలు వస్తున్నాయి. తమకు అనుకూలంగా ఉన్నవారిని ఒక రకంగా లేనివారిని మరో రకంగా చూస్తున్నారు. జగన్, కెసిఆర్ విషయంలో మాత్రం బిజెపి ఎందుకనో వెనకడుగు వేసింది. ఈ ఇద్దరిపైనా అవినీతి ఆరోపణలు చేసినా, పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పటికీ బిఆర్‌ఎస్‌తో లోపాయకారి అవగాహన ఉందన్న ప్రచారం ఉంది. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టడంతో పాటు, తెలంగాణలో ఓ ప్రాంతీయ పార్టీ అవసరం ఉందని బిజెపి గుర్తించివుంటుంది. అందుకే బిఆర్ఎస్ అవినీతిపై మాట్లాడినా పెద్దగా పట్టించుకోవడం లేదు. కవిత విసయంలో కూడా కేసు పెద్దగా బలంగా లేదన్న వాదనలు ఉన్నాయి. ఈ కేసులో కేజ్రీవాల్, కవితలు ఇద్దరూ బెయిల్‌పై బయలకు వచ్చారు. అందుకే గత కెస్ ప్రభుత్వంపై వచ్చిన అవినీతి ఆరోపణలపై బిజెపి నేతలు స్పందించడం లేదు. జగన్ లోపాయకారిగా బిజెపికి అనుకూలంగా ఉన్నాడని విమర్శలు ఉన్నాయి. తెలంగాణలో కూడా కెసిఆర్ అనుకూలంగా ఉన్నందువల్లే ఆయనపైనా ఈగ వాలనీయడంలేదని అంటున్నారు. ఈ విషయమై ఎన్ని విమర్శలు చేసినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో నామమాత్రపు మార్పు కూడా కనిపించడంలేదు. గతంలో విపక్షాలపై అదేపనిగా కేసులు పెట్టడంతో ప్రతిపక్షాలన్నీ కలిసి మూకుమ్మడిగా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చింది. ఇడి, సిబిఐ వంటి సంస్థలను తమ జేబు సంస్థలుగానే మోడీ ప్రభుత్వం భావిస్తోందని ఇండియా కూటమి బాహాటంగానే విమర్శిస్తోంది. ప్రతిపక్షనేతలను నయానో, భయానో లొంగదీసుకోవడానికి, అలా లొంగని వారిని కేసులతో వేధించడానికి ఆ సంస్థలను దుర్వినియోగ పరుస్తున్న తీరుపై రాజకీయ పార్టీలో ఆందోళన చెందుతున్నాయి. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను కేసుల్లో ఇరికించినా ఆయన మళ్లీ అధికారం చేపట్టగలిగారు. బిజెపి నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా గట్టిగా పోరాడుతున్నందునే ఇడిని ఉపయోగించి కేసులు పెడుతున్నారని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఎప్పటినుంచో ఆరోపిస్తోంది. దేశ రాజధాని ఢిల్లీలోనూ ఇదే స్థితి. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆప్ అధ్యక్షుడు కేజ్రివాల్‌తో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఇడి బాధితులుగా మారడానికి కారకులెవరో అందరికీ తెలిసిందే. ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి దుర్నీతికి, దుర్వినియోగానికి ఉదాహరణాలెన్నో! 2014వ సంవత్సరంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి గత ఏడాది జనవరి వరకు దేశ వ్యాప్తంగా 121 మంది రాజకీయ నేతలపై ఇడి కేసులు పెట్టి విచారణ చేపట్టింది. వీరిలో 115 మంది అంటే 95 శాతం మంది ప్రత్యర్థి రాజకీయ పార్టీలకు చెంది, బిజెపిని గట్టిగా వ్యతిరేకించే వారే కావడం గమనార్హం. ఇలా కేసులు నమోదైన వారు బిజెపిలో చేరితే వెంటనే వారిపై నమోదైన కేసులను ఎత్తివేయడం, వారిలో కొందరికి ప్రభుత్వ పదవులను సైతం కట్టబెట్టడం మోడీ సర్కారు బరితెగింపునకు మరో నిదర్శనం. మరోవైపు ఇడి కేసుల్లో నేరం రుజువై శిక్షపడినవి చాలా తక్కువ. అధికారిక లెక్కల ప్రకారం 2011 నుండి ఇడి 1600 కేసులు నమోదు చేసి, 1800 దాడులను ఇడి నిర్వహించింది. అయినా, భయపడుతున్నారంటే ఇతర దర్యాప్తు సంస్థలకు లేని ప్రత్యేక అధికారాలు ఇడి కి ఉండటమే కారణం. ముఖ్యంగా న్యాయస్థానాల అనుమతి లేకుండానే ఆస్తులు జప్తు చేసే అధికారం ఒక సారి కేసు నమోదైతే నేరం చేయలేదని రుజువు చేసుకునే బాధ్యత నిందితునిపైనే మోపడం వంటి అధికారాలను ఇ.డి కి అప్ప గించారు. ప్రస్తుత పార్లమెంటులోని ప్రతిపక్ష సభ్యుల్లో దాదాపు 90 శాతం మంది ఏదో ఒక కేంద్ర దర్యాప్తు సంస్థ నిఘానీడలో ఉన్నట్లు ఇటీవల విడుదలైన ఒక నివేదిక పేర్కొంది. తీవ్ర స్థాయిలో జరుగుతున్న ఈ అధికార దుర్వినియోగాన్ని అరికట్టి, దర్యాప్తు సంస్థల నిష్పాక్షికతపై ప్రజానీకంలో తిరిగి నమ్మకం కలిగించాల్సి ఉంది. దర్యాప్తు సంస్థలకు స్వయం ప్రతిపత్తి మాత్రమే దీనికి పరిష్కారం. ఇలా చేయడం వల్ల నిజంగానే తప్పులు చేసిన వారి భరతం పట్టవచ్చు.

# ఆంధ్రుల హక్కును ముక్కలు చేస్తారా?



ఆంధ్రుల హక్కుగా ఆవిర్భవించిన విశాఖ ఉక్కును ముక్కలు ముక్కలుగా చేసి,కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్రలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వేగవంతం చేయడం దుర్మార్గం. 32 మంది ప్రాణత్యాగంతో పురుడు పోసుకుని, ఆంధ్రుల ఆత్మగౌరవానికి, ఆర్థిక స్వావలంబనకు, సామాజిక ప్రగతికి వెన్నుదన్నుగా ఉన్న కర్మాగారాన్ని ప్రైవేటీకరించ కుండా అడ్డుకుంటామని ఎన్నికల ముందు హామీలు గుప్పించిన రాష్ట్రంలోని టిడిపి కూటమి పెద్దలు నోరుమెదపకపోవడం శోచనీ యం. ప్లాంట్‌లో కీలకమైన 210 మెగావాట్ల కేప్టివ్ పవర్‌ప్లాంట్, థర్మల్ పవర్‌ప్లాంట్ సహా 44 విభాగాలను ప్రైవేటీకరించేందుకు టెండర్లను ఆహ్వానించడం సరికాదు. ఆది నుంచీ ప్రభుత్వరంగాన్ని తెగనమ్ముతూ.. కార్పొరేట్లకు దోచిపెడుతున్న మోడీ సర్కారు 2021 లోనే విశాఖ ఉక్కును ప్రైవేటీకరించాలని మంత్రివర్గంలో నిర్ణయిం చింది. ప్లాంట్‌ను ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని, ప్రధానితో మాట్లాడి ప్లాంట్‌ను అభివృద్ధి చేస్తామని కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వా మి ఆ తరువాత ప్రకటించారు. పలుమార్లు విశాఖలో సభలకు హాజరై అనర్గళంగా మాట్లాడినా ఈఅంశంపై ప్రధానిది మూగనోమే. ఇటీవల పార్లమెంట్‌లో ఓ ప్రశ్నకు సమాధానంగా విశాఖప్లాంట్ ప్రైవేటీకరణను ఉపసంహరించుకోలేదని, వ్యూహాత్మక భాగస్వామికి అప్పగిస్తామని మోడీ సర్కారు చెప్పడం.. ప్రభుత్వ రంగంపైనున్న కక్షపూరిత వైఖరే. తాము అధికారంలోకి వస్తేనే విశాఖ ప్లాంట్‌ను పరిరక్షించడం సాధ్యమవుతుందన్న టిడిపి కూటమి పెద్దల మాటలను నమ్మిన స్థానిక ప్రజలు ఇక్కడిఎమ్మెల్యేకు రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతోవిజయాన్ని అందించారు. ఆతరువాత రూ.11,440 కోట్ల ప్యాకేజిని కేంద్రప్రభుత్వం ప్రకటించడంతో ప్రైవేటీకరణ ఆగిపోయిందంటూ సిఎం,డిప్యూటీ సిఎం మొదలు కూటమి పెద్దలంతా ఊరూవాడా ప్రచారం చేశారు. ఆప్యాకేజీ ఫ్యాక్టరీని ముస్తాబు చేసి,కార్పొరేట్లకు తెగనమ్మేందుకేనని, అభివృద్ధి చేసేందుకు అవ సరమైన ప్రణాళికలేవీ లేవనిఅప్పట్లోనే విమర్శలు వచ్చాయి. 73లక్షల టన్నుల ఉత్పత్తిని సాధిస్తామని, మూడో బ్లాస్ట్ ఫర్నేస్ ఏర్పాటు చేస్తామని ప్రకటిస్తూ పర్మినెంట్ కార్మికులకు విఆర్‌ఎస్‌లు ఇవ్వడం, కాంట్రాక్టు కార్మికులను తొలగించడంపై ఆందోళనలు భగ్గుమన్నా యి. కార్మికులకు జీతాలు బకాయిలు పెట్టడం, చాప కింద నీరులా ప్రైవేటీకరణ ప్రక్రియను సాగిస్తుండటం కేంద్రం దుర్నీతికి నిదర్శనం. ప్రభుత్వ రంగంలో దేశానికి మణిహారంలా ఉన్న విశాఖ ఉక్కుకు క్యాప్టివ్ మైన్స్ ఇవ్వకపోవడమే నష్టాలకు కారణం. కీలకమై న ఉక్కు ఖనిజాన్ని టన్నుకు రూ.2000 నుంచి రూ.8000 వరకూ అదనంగా చెల్లించాల్సి రావడం, కీలకమైన గంగవరం పోర్టును అదానీకి కట్టబెట్టి సకాలంలో వేగన్ల ద్వారా ఖనిజం అందకుండా అడ్డుకోవడం, రైల్వే వేగన్లను సైతం సక్రమంగా కేటాయించకపోవడం, తగినన్ని నిధులు లేకనిల్వ చేసుకోలేని పరిస్థితులు ఇలా కేంద్రంలోని ప్రభుత్వాల దుర్మార్గపు ప్రైవేటీకరణ చర్యలే నష్టాల పాలు చేస్తున్నాయి. మైన్స్‌ను కేటాయించాలని, ప్రభుత్వరంగంలోని సెయిల్‌లో విలీనం చేయాలని కార్మికులు ఆందోళన చేస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించిందిలేదు. రాష్ట్రంలో వెనుకబ డిన ప్రాంతాల్లో భారీ కర్మాగారాలను నిర్మించడానికి బదులు విశాఖ ఉక్కుకు పోటీగా ప్రైవేటురంగంలో ఆర్సెలార్‌మిట్టల్ పరిశ్రమను నక్కపల్లిలో ఏర్పాటు చేసేందుకు సిఎంతో పాటు కూటమి సహకరిం చడం సిగ్గుచేటు. ఇంకా పనులే ప్రారంభం కాని ఈ ఫ్యాక్టరీకి కే ప్టివ్ మైన్స్‌ను కేటాయించాలని, ఇతర సౌకర్యాలు కల్పించాలని స్వయంగా సిఎం ప్రధానిని కోరడం, ఇటీవల ఎంపిలు వినతులు ఇవ్వడం, విశాఖ ప్లాంట్‌ను ప్రస్తావించకపోవడం దేనికి సంకేతం! 30 వేల మందికి ప్రత్యక్షంగా, లక్ష మందికి పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి, సామా జిక న్యాయానికి అండగా ఉన్న కర్మాగారాన్ని కార్పొరేట్ పెద్దలకు కట్టబెడితేఒనగూరే ప్రయోజనమేమిటో కేంద్రం సమాధానం చెప్పాలి.రెండు లక్షల కోట్లకుపైగా విలువైన 22 వేలఎకరాలను కార్పొరేట్లకు అప్పగించే కుట్రలు వాటిని అప్పగించిన 16,500 మందికిపైగా రైతుల ఆశలను నట్టేటముంచడమే. ప్రైవేటురంగంలో అద్భుత ఫలితాలు వస్తాయంటూ అప్పులన్నీ తీర్చేసి కారుచౌకగా టాటాలకు అమ్మేసిన తరువాత ఎయిర్ ఇండియా వెలగబెడుతున్న నిర్వాకం లాంటి అనేక అనుభవాలున్నా.. వైఖరి మార్చుకోని మోడీ సర్కారు తీరదుర్మార్గం.ఎన్‌డిఎ కూటమిలో భాగస్వాములైన టిడిపి, జనసేన, సహకరిస్తున్న వైసిపి పెద్దలు ఇప్పటికైనా జనహితం కోసం మారాలి. ఉపరాష్ట్రపతి ఎన్నికను అందుకు వినియోగించుకునే ప్రయత్నం చేయాలి.

# రాయలసీమలో వజ్రాల వేట..



కర్నూలు: రాయలసీమ ప్రాంతంలో కురిసిన వర్షాలు కర్నూలు, అనంతపురం జిల్లాల ప్రజల అదృష్టాన్ని పరీక్షించే సమయంగా మారాయి! ఖరీఫ్ సాగుతో పాటు ఇక్కడ వజ్రాల వేట కూడా జోరుగా సాగుతోంది. జొన్నగిరి, తుగ్గలి, పెరవలి మండలాల్లో వజ్రాలు దొరుకు తాయనే ప్రచారం ఎప్పటినుంచో ఉంది. ఈ వర్షాలకు భూమి తడిసి, విలువైన రాళ్లు పైకి తేలుతాయన్న మాటలతో..స్థానికులు, వ్యాపారు లు, ఇతర ప్రాంతాల నుంచి వజ్రాల వేటకు వస్తున్నారు."ఒక్క రాయి దొరికినా మీ అదృష్టమే మారిపోతుంది" అని మహబూబ్‌నగర్ జిల్లా కు చెందిన వ్యాపారవేత్తభరత్ పలోద్ అన్నారు. సాధారణ రైతులు కూడా కోటీశ్వరులైన కథలు ఈ ప్రాంతంలో ఎంతో మందికి స్ఫూర్తిని చ్చాయని ఆయన తెలిపారు. పలోద్ స్వయంగా 2018లో తొలి వజ్రాన్ని కనుగొన్నారు. ఈ ఏడాది మరొక వజ్రాన్ని రూ. 8 లక్షలకు అమ్ముకున్నానని చెప్పారు.సామాజిక కార్యకర్త దీపికా దుసకంటి గతంలో రూ. 5 లక్షల విలువైన వజ్రాన్ని అమ్మి, ఆ డబ్బుతో పేద పిల్లల చదువుకు సాయం చేసినట్లు గుర్తు చేసుకున్నారు."ఈసారి రూ.10 లక్షల విలువైన వజ్రం దొరికింది. దీన్ని కూడా విద్యార్థుల కోసమే ఉపయోగిస్తాను," అని ఆమె తెలిపారు.వజ్రాలు దొరుకుతున్న వీడియోలు చూసి జొన్నలగిరికి వచ్చాననిచిత్తూరుకు చెందిన రైతు గోదావరమ్మ చెప్పారు. "నేను ఆలస్యంగా వచ్చినా, వెతుకులాట కొనసాగిస్తాను. ఒక్కటి దొరికినా మా కుటుంబానికి సాయం అవుతుంది," అని ఆమె అన్నారు.కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్ మాట్లాడుతూ.. కర్నూలు, అనంతపురం జిల్లాల్లో వజ్రాల గురించి అనేక కథలు ఉన్నాయన్నారు. "ప్రజలు పని కోసం వలస వెళ్లి, వర్షాకాలంలో తిరిగి వచ్చి వజ్రాల వేటలో పాల్గొంటారు. ఇంత పెద్ద మొత్తంలో వజ్రాల వేట సాగుతున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి నేరాలు నమోదు కాలేదు," అని ఆయన తెలిపారు. భూమిని తమదని చెప్పుకుని బయ టివారిని అడ్డుకున్న సందర్భాలు ఉన్నప్పటికీ, పెద్దగా గొడవలు లేదా నేరాలకు సంబంధించిన సంఘటనలు జరగలేదని ప్రవీణ్ పేర్కొన్నా రు. ఈ సీజన్‌లో చాలా విలువైన వజ్రాలు దొరికినట్లు వార్తలు రావడం తో మరింత ఉత్సాహం పెరిగింది. పెరవలి గ్రామానికి చెందిన వెంకటేశ్వర రెడ్డి అనే కూలీకి దొరికిన వజ్రాన్ని స్థానికవ్యాపారికి రూ.15లక్షలకు అమ్ముకున్నాడని సమాచారం. అనంతపురం జిల్లాలో 40 ఎకరాలకు పైగా భూమి ఉన్న పీ బజరం గలాల్, తన భూమిలో వజ్రాల వేటకు అభ్యంతరం లేదని చెప్పారు. చాలామందికి ఇక్కడ వజ్రాలు దొరికాయని, వారికి తాగునీరు, ఆహారం కూడా అందిస్తున్నట్లు తెలిపారు. "ఈ వజ్రాలు ఇతరుల జీవితాల్లో సంతోషం తెస్తే, నేను పూర్తిగా మద్దతు ఇస్తాను," అని ఆయన అన్నారు.కర్నూలు జిల్లా మద్దికేర మండలానికి చెందిన శ్రీనివాసులు అనే రైతుకు రూ. 2 కోట్లు విలువ చేసే అరుదైన వజ్రం దొరికినట్లు, అది సిండికేట్‌కు చెందిన వ్యాపారులకు అమ్ముకున్నట్లు వార్తలు వచ్చాయి.ఈ ఏడాది దొరికిన వజ్రాల్లో ఇదే అత్యంత విలువైనదని అధికారులు తెలిపారు. తుగ్గలి మండలం చింతలకొండ గ్రామంలో ప్రసన్న అనే మహిళ తన పొలంలోదున్నుతుండగా మెరిసే రాయిదొరికింది. దానిని స్థానిక వ్యాపారికి రూ.13.5 లక్షలకు అమ్మింది.

ఈ విషయం ఆమె కుటుంబానికే కాకుండా గ్రామంలోని అందరికీ ఆనందాన్ని ఇచ్చిందని గ్రామస్తులు తెలిపారు.జొన్నగిరి, పాగిదిరాయి, ఎర్రగుడి, ఉప్పర్లపల్లి వంటి ప్రాంతాల్లో వజ్రాల వేట వర్షాకాలంలో ఎక్కువగా ఉంటుంది. భారీ వర్షాలకారణంగా భూమిలోపలఉన్న రాళు బయటపడతాయని అంటూ ఉంటారు. అయితే చాలామందిఖాళీ చేతులతోనే తిరిగి వెళ్తారు. అయినా అప్పుడప్పుడు దొరికే వజ్రాలు వేలాది మందికి స్ఫూర్తిని ఇస్తుంటాయి. కొన్ని సిండికేట్‌లు వజ్రం నాణ్యతపై అనుమానాలు వ్యక్తం చేసి, తక్కువ ధరకు కొనేందుకు ప్ర యత్నిస్తాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనిని ఎదుర్కోవడానికి కొంతమంది స్థానికులు ఆన్‌లైన్ వేలంలేదా సోషల్ మీడియాలో తమ వజ్రాలను యాడ్స్ రూపంలో పెట్టి మెరుగైన ధరలను పొందుతున్నా రు. ఈ వ్యాపారంపై ప్రభుత్వం ఎలాంటి నిబంధనలను రూపొందించలే దు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఉన్నప్పుడు వజ్రాలకు ఎందుకు ఉండకూడదని పలువురు వంటి రైతులు ప్రశ్నిస్తున్నారు.ఈ వజ్రాల వేట శతాబ్దాల చరిత్రను కలిగి ఉంది. విజయనగర రాజుల ఖజానాలోకి రాయలసీమలో దొరికిన వజ్రాలు వెళ్లాయని జానపద కథలు చెబుతున్నాయి. ఈ వజ్రాల వేట కేవలం డబ్బు సంపాదించడం మాత్రమే కాకుండా, ఈ ప్రాంత ప్రజల జీవన శైలిలో ఒక భాగం అయింది. వలస వెళ్లిన కుటుంబాలు..వర్షం పడగానే తిరిగి వచ్చి అదృష్టాన్ని పరీక్షించుకుంటాయి. అధికారులు దీనిని ఒక రకమైన "వజ్రాల వ్యవసాయం" అని పిలుస్తున్నారు. కఠినమైన భూభాగంలో, అదృష్టం, విశ్వాసం, పట్టుదలపై ఆధారపడిన ఈ వజ్రాల వేట, ఈ ప్రాంతంలో ఒక ప్రత్యేకమైన సాంప్రదాయంగా కొనసాగుతోంది.

# మళ్లీ తెరపైకి ఇచ్చంపల్లి..!

కరీంనగర్, : కాళేశ్వరం వల్ల తెలంగాణకు లాభం లేదని.. దానివల్ల విపరీతమైన ఖర్చు అవుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తున్నది. ఇందులో భాగంగానే ఖర్చు లేకుండానే.. తెలంగాణలో మెజారిటీ పంట పొలాలకు సాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలోనే నిజాం కాలం నాటి ప్రాజెక్టును తెరపైకి తీసుకువచ్చిం ది. ఇంతకీ ఆ ప్రాజెక్టు ఏమిటి? నిజాం కాలంలోనే ఫ్రెంచ్ దేశాలు చెందిన ఇంజనీర్లు ఇచ్చంపల్లి ప్రాజెక్టును మొదలుపెట్టారు.. ఆ తర్వాత ఈ ఆగిపోయింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా నదుల అనుసంధానం గురించి చర్చ జరుగుతున్న నేపథ్యంలో.. నిజాం కాలంలో ఇచ్చంపల్లి ప్రాంతం వద్ద నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టును పూర్తి చేయాలని రేవంత్ ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. అంతేకాదు ఈ ప్రాజెక్టు పూర్తి చేసి గోదావరి జలాలను బీడు భూములకు మళ్ళించాలనేది ప్రభుత్వ లక్ష్యంగా ఉంది.ఫ్రెంచ్ దేశానికి చెందిన 30 మంది ఇంజనీర్లు.. వేలాది మంది కూలీలు ఇచ్చంపల్లి ప్రాజెక్టు పనుల్లో అప్పట్లో తలమున కలయ్యారు. ఒకవేళ ఆ ప్రాజెక్టు గనుక అప్పట్లో పూర్తయి ఉంటే హైదరాబాద్ నగరానికి నిత్యం తాగునీరు అందేది. అంతేకాదు లక్షల ఎకరాలకు సాగునీరు కూడా అందేది. అయితే అనుకోకుండా ఏర్పడిన అవాంతరాల వల్ల ఈ ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయి. అంతు చిక్కని వ్యాధి సోకి ఇంజనీర్లు, కూలీలు చనిపోయారు. ఇక ఆ తర్వాత ఆ ప్రాజెక్టు పనులు మొదలు కాలేదు. అయితే ఇప్పటికి నాటి కట్టడాలు కనిపిస్తూనే ఉన్నాయి.. ముఖ్యంగా చత్తీస్ గడ్ వైపు నిర్మించిన బండ్ అత్యంత బలంగా కనిపిస్తోంది.నదులను అనుసంధానం చేయాలని ఇటీవల కేంద్రం ప్రయత్నాలు చేస్తోంది. మరోవైపు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఇక్కడి జీవ నదులను అనుసంధానం చేయాలని భావిస్తున్నారు.. ఇందులో భాగంగానే ఇటీవల ఇంజనీర్లు సమగ్రంగా పరిశీలన చేపట్టారు. ఇచ్చంపల్లి ప్రాజెక్టుతో పాటు ములుగు జిల్లా మంగపేట మండలం రాంపురం, కన్నాయిగూడెం మండలం కంతనపల్లి వద్ద గోదావరి పరివాహక ప్రాంతాలను పరిశీలించారు. అయితే నాడు ఫ్రెంచ్ ఇంజనీర్లు డిజైన్ చేసిన ఎత్తిపోతల పథకం నేటికీ అనుకూలంగానే ఉందనే భావన సాగునీటి రంగ వ్యక్తమవుతోంది. అయితే నాటి కట్టడాలను పునరుద్ధరించి.. ఇప్పటి కాలానికి అనుగుణంగా ఆధునికరించి గోదావరి జలాలను బీడు భూములకు మళ్ళించాలనేది రేవంత్ ప్రభుత్వం ప్రతిపాదనగా ఉన్నట్టు తెలుస్తోంది.మరోవైపు గోదావరి నది మీద నిర్మించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి మహారాష్ట్ర నుంచి వచ్చే ప్రాణహిత నది నీళ్లు మాత్రమే ఆధారం. ప్రాణహిత ప్రవాహం వల్ల మేడిగడ్డ ప్రాంతంలో 2,843 ఎ౦ఓ ల మీరు అందుబాటులో ఉంటుంది. ప్రాణహిత తరహాలోనే ఎంత చెప్పండి ప్రాంతం ఎగువన 108 మీటర్ల దూరంలో ఇంద్రావతి నది గోదావరిలో కలుస్తుంది. పూర్తిగా అడవి ప్రాంతం నుంచి వస్తున్న ఇంద్రావతి నది ప్రవాహం వృధాగా సముద్రంలో కలుస్తోందని నిపుణులు చెబుతున్నారు. ప్రాణహితతో పాటు ఇంద్రావతి నది ప్రవాహాన్ని కూడా పూర్తిస్థాయిలో వాడుకుంటే తెలంగాణలో కరువు అనేది ఉండదని అధికారులు చెబుతున్నారు. ఇచ్చంపల్లి వద్ద ప్రాజెక్టు నిర్మించి.. ఆ నీటిని నాగార్జునసాగర్ వైపు తరలిస్తే మరింత ఉపయుక్తంగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఇచ్చంపల్లి వద్ద 600 టిఎంసిల నీరు అందుబాటులో ఉంటుందని సాగునీటి రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కృష్ణా నది పరివాహకంలో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవడం లేదు.. గోదావరి పరివాహక ప్రాంతంలో మాత్రం వర్షాలు మెండుగా ఉంటున్నాయి. అందువల్లే ఇచ్చంపల్లి ప్రాజెక్టు నిర్మించి.. తద్వారా ఆ నీటిని కృష్ణా నదికి మళ్లిస్తే నీటి కొరతను తగ్గించవచ్చునేది సాగునీటి రంగ నిపుణుల అభిప్రాయం.. ఇంద్రావతి నదికి 116 మీటర్ల దూరంలో ఉన్న భూపాలపల్లి జిల్లా పలిమెల ఆరంపల్లి వద్ద అప్పట్లో ఫ్రెంచ్ ఇంజనీర్లు గోదావరి నదిపై ఆనకట్టను నిర్మించారు.

# మరోమారు బంగారం, వెండి ధరల పెరుగుదల




న్యూఢిల్లీ,: దాదాపు ఆగస్టు నెల చివరికి వచ్చినప్పటికీ బంగారం, వెండి రేట్లలో ర్యాలీ కొనసాగుతూనే ఉంది. ప్రధానంగా అమెరికా ఆర్థిక వ్యవస్థ, ట్రంప్ దూకుడు చర్యలతో పాటు– ప్రపంచ భౌగోళిక రాజకీయ పరిస్థితులు ఇన్వెస్టర్లను ప్రభావితం చేస్తున్నాయి. దీనికి తోడు సెప్టెంబర్ ఫెడ్ వడ్డీ రేట్ల తగ్గింపు ఊహాగానాలు గోల్డ్ వంటి సేఫ్ హెవెన్ దిశగా పెట్టుబడిదారులు మారేలా చేస్తోందని రేట్ల పెరుగుదల గురించి బులియన్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 24 క్యారెట్ల బంగారం రేటు ఆగస్టు 29తో పోల్చితే 10 గ్రాములకు న రూ.1640 పెరిగింది. అంటే గ్రాముకు రేటు– రూ.164 పెరగటంతో కొనుగోలు దారులకు ధరలుచుక్కలు చూపిస్తున్నాయి. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రేటు– ఆగస్టుతో పోల్చితే అంటే న 10 గ్రాములకు రూ.150 పెరుగుదలను చూసింది. బంగారం రేట్లతో పాటు– మరోపక్క వెండి కూడా తమ ర్యాలీని వారాంతంలో కొనసాగిస్తోంది. న కేజీకి వెండి ఆగస్టు 29తో పోల్చితే రూ.11 వందలు పెరగటంతో తెలుగు రాష్ట్రాల్లో స్వచ్ఛమైన సిల్వర్ రేటు– కేజీకి రూ.లక్ష 31వేలకు చేరుకుంది. అంటే గ్రాము వెండి రేటు– రూ.131 వద్ద విక్రయాలు జరుగుతున్నాయి.

# టపాసులు పేలి చిన్నారులకు గాయాలు

నెల్లూరు, తెలంగాణ దిశ : ఉదయగిరి మండలం అప్పసముద్రం పంచాయతీ నడింపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మద్యం సేవించి, టపాసుల ను పేల్చడంతో అదే వైపు నిమజ్జనంకు వెళు న్న అప్పసముద్రం వినాయకుడిని తీసుకొని వెళ్తున్న ట్రాక్టర్ లో నిప్పు రవ్వలు పడడంతో ఆ ట్రాక్టర్ ఉన్న టపాసులు పేలడంతో 10 మందికి గాయాలయ్యా యి. వారిలో ఎనిమి ది మందికి తీవ్ర గాయాలు కాగా ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన వారిలో నలుగురిని వింజమూరులోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. మరో నలుగురిని ఆత్మకూరులోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆయా వైద్యశాలలో గాయాలైన వారికి వైద్యులు చికిత్సలు అందిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు హాస్పిటల్ కి చేరుకొని విచారిస్తున్నారు.


# రైతులకు దెబ్బమీద దెబ్బ !



ఇప్పటికే యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడ్డ రైతులపై దెబ్బమీద దెబ్బ అన్నట్లుగా అకాల వర్షాలు తీవ్రంగా దెబ్బతీసాయి. పలు జిల్లాల్లో విపరీతమైన భారీ వర్షాలతో పంటలన్నీ నీటమునిగా యి. వేసిన పంటలన్నీ నీటి పాలయ్యాయి. పెట్టుబడులు పూర్తిగా తుడిచి పెట్టుకు పోయాయి. అనేక జిల్లాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఉత్తకాది రాష్ట్రాల్లోనూ ఇలాగే ఉంది. వరదలు వచ్చిన ప్రతిసారీ పంటనష్టం సకాలంలో అందడం లేదు. ప్రభుత్వం నష్టం అంచనా వేసి ఇచ్చే అరకొర పరిహారం కూడా ఎప్పుడు అందుతుందో తెలియదు. ఇకపోతే యూరియా సమస్య ఇప్పటికీ పరిష్కారం కాలేదు. దీనిని బట్టి రైతులు ఎంతగా ఇబ్బంది పడుతున్నారో అర్థం చేసు కోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత మాత్రాన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టడం తగదు. బిజెపి నేతలు కూడా స్థానిక సమస్యపై చర్చించకుండా ఇక్కడి ప్రభుత్వంపైనే నిందలు వేసి చేతులు దులుపుకున్నారు. ప్రభుత్వం పలుమార్లు విన్నవించినా పెద్దగా స్పందించలేదు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు కేటాయించిన ఎరువులు కోటాను పరిశీలిస్తే తెలంగాణపై కొంత పక్షపాతం చూపిస్తున్నట్టుగానే కనిపిస్తోంది. ఈ సంవత్సరం పంటల సేద్యం పెరగవచ్చుననే దృష్టితో రాష్ట్రం 20 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించాలని కోరితే, రాష్ట్రానికేంద్రం కేటాయించింది 9.80 లక్షల టన్నులు మాత్రమే. ఆగస్టు ఆఖరినాటికి 8.30 లక్షల టన్నులు సరఫరా చేయాల్సిఉ ఒడగా ఈనెల ఆఖరికి వచ్చింది 5.66 లక్షల టన్నులు మాత్రమే. ఆ వివరాలు వ్యవసాయశాఖ మంత్రి పత్రికా ముఖంగా వివరించా రు. ఇంకా సుమారు 3 లక్షల టన్నుల లోటు ఉండటం.. సకాలంలో కేంద్రం సరఫరా చేయకపోవటంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఎప్పటికప్పుడు వస్తున్న ఎరువులను మానిటరింగ్ చేస్తూ యూరియాను డిమాండ్ ఉన్న ప్రాంతానికి పంపిస్తున్నామని, రైతులు ఎరువులు దొరకవని ఆందోళన చెందనవస రం లేదని ప్రభుత్వంప్రకటించింది. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నాయకులు.. పాలకుల వైఫల్యమే అంటూ, ఎరువులు సరఫరా చేయలేని చేతకాని ప్రభుత్వాలంటూ విమర్శ నాస్త్రాలు గుప్పిస్తున్నారు. విమర్శలు, మాటలు పక్కకుపెట్టి యుద్ధప్రాతిపదికన ఎరువులు సరఫరా జరిగేలా చూడమని రైతులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. నిజానిజాలు పరిశీలించకుండా రాష్ట్రంలో ఒకరిపై ఒకరు రాజకీయ విమర్శలు చేసుకుంటున్నారు. రైతులు రాత్రింబవళ్లు సహకార బ్యాంకు గోదాముల వద్ద క్యూలైన్లో ఉంటూ.. పట్టా పాస్ బుక్కులు, చివరికి చెప్పులు కూడా క్యూలైన్లలో పెడుతూ, లైన్ లో ఘర్షణలు పడుతూ, కొన్నిచోట్ల లాఠీచార్జీలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఎందుకు ఈ పరిస్థితి వచ్చింది? దీనికి బాధ్యులు ఎవరన్నది ఆలోచించాలి.

రాష్ట్రాలకు యూరియా కేటాయింపులు, సరఫరా పూర్తిగా కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ పరిధిలో ఉంటాయి. రాష్ట్రం గత ఏడాది వేసిన పంటలను దృష్టిలో పెట్టుకుని 10 శాతం విస్తీర్ణం పెరుగుతుందని అంచనా వేస్తూ కేంద్ర ప్రభుత్వానికి ఖరీఫ్ సీజన్ రాకముందే ప్రణాళిక రూపొందించి, 20 లక్షల మెట్రిక్ టన్నులు ఎరువులు కావాలని కేంద్రాన్ని కోరింది. గతంలో ఇచ్చిన 2 లక్షల టన్నులు ఇప్పటికే రాష్ట్రం వద్ద నిల్వలు ఉన్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ఎప్పటికప్పుడు పంపుతున్నామని.. రూ. 80,000 కోట్లు సబ్సిడీ భరించామని చెప్పడం హాస్యాస్పదంగా ఉ ంది. యూరియాపై ప్రభుత్వం భరిస్తున్న సబ్సిడీ ఎక్కువగా ఉంది. ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవాలి. చైనా నుంచే 20 శాతం దిగుమతి చేసుకోవాలి. సబ్సిడీని తగ్గించుకొనే ఎత్తులో భాగంగా తక్కువలో తెప్పించుకొనే ప్రయత్నం చేస్తుందని కేంద్రంపై విమర్శలు ఉన్నాయి. ఏదేమైనా అన్నదాతలకు అగచాట్లు– తప్పట్లేదు. ప్రస్తుతం వేసిన పంటలకు 15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రభుత్వాన్ని కోరుతోంది. దాంతో డిమాండు ఎక్కువగా ఉండి.. సరఫరా తక్కువగా ఉ ండటంతో.. పంపిణీ కేంద్రాల దగ్గర వేకువ జాము నుంచే పడిగాపులు కాస్తున్నప్పటికీ సరుకు కొంతమందికే అందటంతో ఆందోళన మొదలయ్యింది. డిమాండును అడ్డుపెట్టుకొని పలుచోట్ల నల్ల బజారు విక్రయాలు యధేచ్ఛగా రూ.266 బస్తాను రూ. 400 వరకు అమ్ముతున్నారని విమర్శలు వస్తున్నాయి. పారిశ్రామిక అవసరాల కోసం వ్యవసాయ యూరియాను దారి మళ్ళిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. అతిగా రసాయన ఎరువుల వినియోగం, పంట మార్పిడి విధానం లేనందున నేలలో మంచి బ్యాక్టీరియా నశిస్తుంది. అతిగా నీరు పెట్టడం, ఎరువులు, రసాయనాలు వాడటం వల్ల భూసారం క్షీణిస్తుంది. రసాయన ఎరువులు, గుమ్మరిస్తే ఫల సాయం రెట్టింపు కాదు. దీనిపై రైతాంగంలో అవగాహన పెంచడంలో ప్రభుత్వాల వైఫల్యం.. మన ఆహార భద్రతనే ప్రమాదంలోనికి నడుతుంది. సాగు భూములను కాపాడుకోవాలంటే ఎప్పటికప్పుడు భూసార పరీక్షలు నిర్వహిస్తూ, తగినంత పరిణామంలోనే ఎరువులు చల్లేలా అన్నదాతను చైతన్య పరచాలని భారత వ్యవసాయ పరిశోధన మండలి హెచ్చరించింది. అయితే మోడీ నేతృత్వంలోని కేందప్రభుత్వం ఇప్పటివరకు ఒక్కటంటే ఒక్క రైతు అనుకూల నిర్ణయం తీసుకోలేదు. అప్పుడప్పుడూ మద్దతు ధరలు పెంచడం తప్ప చేసిం దేమీ లేదు. రైతుల సంఘాల నుంచి వ్యతిరేకతలు, ఆందోళనలు వస్తున్నా చర్చించడం లేదు. సాగుచట్టాలు తీసుకుని వచ్చాక అవి ఎందుకు మంచివో చెప్పలేక పోయింది. వాటిని రద్దుచేస్తున్న సమయంలోనూ ఎందుకు రద్దు చేస్తుందో చెప్పలేదు. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా జాతీయ సాగు విధానం తీసుకుని రావడంలోనూ.. దేశీయంగా పంటలను ప్రోత్సహించడంలోనూ విఫలమయ్యింది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న మోడీ పండించిన పంటలను కొనుగోలు చేసే దిక్కు లేకుండా చేసింది. దేశీయంగా పంటలు పండుతున్నా ఎగుమతులపై ఆంక్షలు విధిస్తున్నారు. దీంతో రైతులు పోరుబాట పడుతున్నారు. ఈ పరిస్థితి నుంచి బయటపడే విధానాలు రావాలి. అందుకు తగిన కృషి చేయాలి.

# ప్రియుడిని పెండ్లి చేసుకోవడానికి ఇంట్లో నుంచి వెళ్లిపోయింది..




ఇండోర్: ఇది చదవగానే అప్పుడెప్పుడో 2007లో షాహిద్ కపూర్, కరీనా కపూర్ జంటగా నటించిన 'జబ్ వి మెట్' సినిమా గుర్తొచ్చింది కదా. అవును అచ్చం ఆ సినిమా కథ లానే 18 ఏండ్ల తర్వాత ఇప్పుడు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగింది. ఇండోర్‌కు చెందిన శ్రద్ధ తివారి అనే 18 ఏండ్ల యువతి.. సార్థక్ అనే యువకుడిని ప్రేమించింది. అతడిని పెండ్లి చేసుకోవడానికి చెప్పాపెట్టకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. రైల్వే స్టేషన్‌కు వస్తానని చెప్పిన యువకుడు.. మొహం చాటేశాడు. అతని కోసం గంటల తరబడి నిరీక్షించిన ఆమె ఎంతకూ రాకపోవడంతో ఫోన్ చేయగా.. నిన్ను పెండ్లి చేసుకోవడం నాకు ఇష్టం లేదు అని బదులిచ్చాడు. దీంతో ఏం చేయాలో తోచక పగిలిన గుండెతో ఆ స్టేషన్‌కు వచ్చిన రైలు ఎక్కేసింది. ఆ రైలు ఎటు పోతుంది, తాను ఎక్కడికి వెళ్లాలో కూడా

**వారం తర్వాత మరో యువకుడితో ప్రత్యక్షమైంది**

తెలియదు. అయితే కొన్ని తర్వాత రత్నామ్ రైల్వే స్టేషన్‌లో దిగిపోయి ంది. తన భవిష్యత్ ఏంటని ఆలోచిస్తూ అక్కడే కూర్చుం డిపోయింది. ఈ క్రమంలో తన కాలేజీలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న కరణ్‌దీప్.. ఒంటరిగా కూర్చున్న శ్రద్ధను రైల్వే స్టేషన్‌లో చూశాడు. ఈ సమయంలో ఇక్కడ ఉన్నావేంటి, అసలు ఏం జరిగిందని అడగడంతో జరిగిన సంగతి మొత్తం చెప్పింది. దీంతో తిరిగి ఇంటికి వెళ్లాలని, తల్లిదండ్రులకు అసలు విషయం చెప్పాలని సూచించాడు. అందుకు ఆమె నిరాకరించింది. నేను పెండ్లి చేసుకోవాలని ఇంట్లో నుంచి వచ్చేశాను. వివాహం చేసుకోకుండా ఇంటికి వెళ్తే నేను బతికి ఉ ండను అని అనికి తెలిపింది. అయితే ఆమెకు ఎంతగా సర్ది చెప్పాలని చూసినా ఇంటికి వెళ్లేందుకు ఒప్పు కోలేదు. దీంతో తనను పెండ్లి చేసుకోవాలని కరణ్‌దీప్ కోరడంతో.. ఒప్పుకుంది. అనంతరం ఇద్దరూ కలిసి మహేశ్వర్–మండలేశ్వర్‌కు వెళ్లి పెండ్లి చేసుకున్నారు. అక్కడి నుంచి మాండ్‌సౌర్‌కు చేరుకున్నారు. తాను క్షేమంగానే ఉన్నానని తన తండ్రి అనిల్ తివారీకి ఫోన్ చేసి చెప్పింది. దీంతో ఈ రాత్రికి హోటల్ ఉండాలని, తెల్లారి ఇంటికి వచ్చేయాలని తండ్రి ఆమెకు చెప్పారు. అయితే ఆ జంటకు రూమ్ ఇవ్వడానికి ఏ హోటల్ కూడా ఒప్పుకోకపోవడంతో అనిల్‌కు సమా చారం ఇచ్చారు. దీంతో అతడు రైలు టికెట్లు కొనేందుకు కరణ్‌దీప్ అకౌంట్‌కు డబ్బులు పంపాడు. చివరికి ఇండోర్ చేరుకున్న ఆ జంట.. ఎంఐజీ పోలీసును ఆశ్రయించారు. దీంతో అనిల్ తివారీకి పోలీసులు సమాచారం అందించారు. తన కూతురు ఇంటికి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అయితే శ్రద్ధ, కరణ్‌దీప్‌లను పది రోజుల పాటు దూరంగా ఉంచుతామని, ఆ తర్వాత కూడా అతనితోనే కలిసుం టానని చెబితే వారి వివాహానికి అగీకరింస్తామని చెప్పారు

# కాళేశ్వరం కూలిందంటూ బురద రాజకీయాలు సిగ్గుచేటు

**గోదావరిఖని, తెలంగాణ దిశ :** ఎల్లంపల్లి ప్రాజెక్టు పర్యటన వెనుక దుర్దేశమైన కుట్ర దాగి ఉందని రామగుండం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి అన్నారు. స్థానిక మార్కండేయ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి, మెదక్, సిరిసిల్ల తదితర జిల్లాల్లో వరదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పుడు, ముఖ్యమంత్రి వీరి సమస్యలను పరిష్కరించకుండా ఎల్లంపల్లికి రావడం వెనుక ఉద్దేశపూర్వక రాజకీయ కుట్ర ఉందని వారు ఆరోపించారు.వరద బాధితులను పరామర్శించాల్సిన ముఖ్యమంత్రి, ఇక్కడికి వచ్చి గోదావరికి హారతి పెట్టి, మాజీ సీఎం కేసీఆర్, హరీష్‌రావుపై ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. ఇది బురద రాజకీయాలకు తార్కాణం" అని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో గోదావరి సజీవనది ఉండేదని.. ఇప్పుడు ఓ ఎడారిలా తయారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఎల్లంపల్లి ఆధారంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు నిర్మించబడ్డాయి. గోదావరి 365 రోజులు నీటితో నిండిపోయిందని..కానీ ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో నది ఎడారిలా మారి, రైతులు నీటి కోసం అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రుణమాఫీ 40 శాతం మాత్రమే అమలు జరిగిందని.. రైతు సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావడం లేదని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో భూగర్భజలాలు పెరిగి మూడు పంటలు పండించే స్థితి ఏర్పడిందని.. రైతుల అకౌంట్లలో సమయానికి డబ్బులు జమ అయ్యేవని అన్నారు. కానీ ఇప్పుడు రైతులు అప్పుల పాలై ఆత్మహత్యల దారిలో నెట్టబడుతున్నారనీ అన్నారు. "కాళేశ్వరం కూలిపోతుంది, మరమ్మత్తులు చేయలేమని ముఖ్యమంత్రి చెప్పడం సిగ్గుచేటని.. గోదావరి నీటిని ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు తరలిస్తానని ఆయన చెప్పడం తెలంగాణను మోసం చేయడమే అని అన్నారు. సీఎం పదవిలో ఉండి చిల్లర భాష వాడటం తగదని. కేసీఆర్ గురించి తక్కువగా మాట్లాడితే ఊరుకోబోము" అని హెచ్చరించారు. కాళేశ్వరం వ్యయం 85 వేల కోట్లు మాత్రమే. లక్ష కోట్ల అవినీతి జరిగిందని చెప్పడం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు అజ్ఞానంనకు నిదర్శనం అని అన్నారు. వరదలు, రైతుల ఆత్మహత్యలు, గురుకులాల్లో విద్యార్థుల మరణాలపై సమీక్ష చేయకుండా కేసీఆర్‌ను తిట్టడమే ఆయన పని అయింది" అని తెలిపారు. తుమ్మీనా దగ్గిన హెలికాప్టర్లలో తిరుగుతూ.. ప్రారంభోత్సవాలకు తిరగడమే పనిగా పెట్టుకున్నారు.వరద బాధితులను పరామర్శించిన దాఖలాలు లేవు. రైతుల సమస్యలు, ప్రజల కష్టాలు వారికి కనబడవు అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం పై అవాకులు చేవా కులు మానుకోవాలని.. రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజుల్లో రైతాంగం కాంగ్రెస్‌కు తగిన పాఠం చెప్పడానికి సిద్ధంగా ఉ ందని ఆయన హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మత్తులు చేసి సాగునీరు%–%తాగునీరు సమస్యలను తక్షణమే పరిష్కరించాలి, రైతుల సంక్షేమాన్ని పునరుద్ధరించాలి. ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం తథ్యమని ఆయన హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ కార్పొరేటర్ ఐత శివకుమార్, కోఆప్షన్ మెంబర్ తస్లీమ్ భాను– జహీద్ పాషా, మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి, పొన్నం రాజయ్య, కొండ సురేష్, గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్, ములుగురి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.


# బార్ల వైపు చూడని జనం!

**గుంటూరు, తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్ లో కొత్త బార్ల పాలసీకి స్పందన కొరవడింది. ఆశించిన రీతిలో దరఖాస్తులు అందకపోవడంతో ఎక్సైజ్ శాఖ అధికారులు ఆందోళన చెందుతున్నారు. లైసెన్సు ఫీజు భారీగా తగ్గించినప్పటికీ దరఖాస్తుదారులు ముందుకు రాకపోవడానికి కారణాలపై ఎక్సైజ్ అధికారులు ఆరా తీస్తున్నారు. నిజానికి ఏపీలో బార్ల లైసెన్స్ ల కోసం ఎప్పుడూ ఎగబడతారు. బార్లకు సమయం కూడా ప్రభుత్వం పెంచడంతో గిరాకీ పెరిగే అవకాశముంది. అత్యధిక లాభాలను ఆర్జించే అవకాశాలున్నా యి. అయినా సరే ఎందుకో గాని ఈ సారి బార్ల లైసెన్సుల కోసం దరఖాస్తులు అతి తక్కువ రావడంతో దీనిపై ఎక్సైజ్ అధికారులు కింది స్థాయి అధికారులతో మాట్లాడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 840 బార్లకు ఎక్సైజ్ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈరోజుతో దరఖాస్తు గడువు ముగియనుంది. అయితే ఇప్పటి వరకూ వచ్చిన దరఖాస్తులు కేవలం తొంభయి మాత్రమేనని ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. ఇంత తక్కువ దరఖాస్తులు వస్తే లాటరీ వేయడం కూడా కష్టమేనని ఎక్సైజ్ శాఖ అధికా రులు భావిస్తున్నారు. మద్యం వ్యాపారులు ఎక్కువ మంది ఉత్సాహం చూపడానికి గల కారణాలను అన్వేషించడంలో ఎక్సైజ్ శాఖ అధికారులు ఉన్నారు. నిజంగా ఇది ఆశ్చర్యానికి గురి చేస్తుందంటున్నారు. దీనికి ప్రధాన కారణం అధికార పార్టీ ఎమ్మెల్యేల వత్తిడి కూడా కొంత ఉందన్న ఆరోపణలు వస్తున్నాయి. అదే సమయంలో ఎనిమిది జిల్లాల్లో ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడంతో ఎక్సైజ్ శాఖ అధికారులు ఆందోళనలో ఉన్నారు. అనంతపురం, కోనసీమ, అనకాపల్లి, తూర్పు గోదావరి, నెల్లూరు, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఒక్క దరఖాస్తు కూడా రాలేదు. గుంటూరు, ప్రకాశం, విజయవాడ వంటి ప్రాంతాల్లోనూ తక్కువ దరఖాస్తులు వచ్చాయంటున్నారు. అయితే బెల్ట్ షాపులు పెరిగిపోవడంతో పాటు వైన్ షాపులనే మినీ బార్లుగా మలచి వ్యాపారాలను నిర్వహిస్తుండటంతో తాము బార్లకు లైసెన్సు ఫీజు చెల్లించి అనుమతులు పొందినా గిరాకీ రావడం కష్టమేనని భావించి వెనక్కు తగ్గి ఉంటారని అనుమానిస్తున్నారు. మరొకవైపు వ్యాపారులు సిండికేట్ అయ్యారన్న సందేహాలు కూడా ఉన్నాయి.ఎక్సైజ్ శాఖ తీసుకువచ్చిన కొత్త విధానం తమకు అనుకూలంగా లేదనీ.. దానివల్ల తమకు గిట్టుబాటు కాదని వ్యాపారులు ఆసక్తి చూపించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతీ బార్‌కు కనీసం 4 దరఖాస్తులు వస్తేనే లాటరీ తీస్తామనే రూల్ పెట్టడంతో.. అదనపు ఏఆర్ఈటీ 15 శాతాన్ని తొలగించకపోవడం కూడా వ్యాపారులు లైసెన్స్‌లకు అప్లై చేసుకోకపోవడానికి ఒక కారణంగా భావిస్తున్నారు. మరోవైపు.. ఇప్పటికే ఏపీలో మద్యం దుకాణాలకు అనుబంధంగా పర్మిట్ రూమ్‌లను ఏర్పాటు చేసుకునేందుకు ఇటీవలె ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది.

అంతేకాకుండా రూ.99 కి దొరికే క్వార్టర్ మద్యాన్ని బార్‌లలో అమ్మడానికి వీలు లేదనే నిబంధన కూడా తీసుకువచ్చింది.ఎన్టీఆర్ జిల్లాలో 130 బార్‌లు ఉండగా.. కేవలం 10 బార్‌లకే దరఖాస్తులు వచ్చాయి. గుంటూరు జిల్లాలో 110కి గానూ 9 బార్‌లకు మాత్రమే 4 లేదా అంతకంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. కర్నూలు జిల్లాలో 23 బార్‌లకు 6 బార్లకు మాత్రమే 4 లేదా అంతకుమించి అప్లికేషన్లు వచ్చాయి.మొత్తం 3,332 మంది రూ.10 వేలు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకున్నారనీ.. వారంతా అప్లికేషన్ చేసుకున్నారని ఎక్సైజ్ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ నెల 30వ తేదీన ఉదయం 8 గంటల నుంచి లాటరీ తీసే ప్రక్రియ మొదలు అవుతుందని ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిషాంత్ కుమార్ వెల్లడించారు. వినాయక చవితి, బ్యాంకు సెలవుల కారణంగా.. అప్లికేషన్ల స్వీకరణ గడువును పొడిగించినట్లు తెలిపారు.

# అందరూ మిత్రులే...

**విజయవాడ, తెలంగాణ దిశ :** ఏ రాష్ట్రంలోనైనా ప్రాంతీయ పార్టీలు ప్రత్యర్థులుగా ఉంటూ కేంద్రంలో ఉన్న ప్రభుత్వాన్ని ఒకరు మద్దతిస్తే, మరొకరు వ్యతిరేకిస్తారు. కానీ ఏపీ రాజకీయాల తీరు వేరు. 2014 లో రాష్ట్ర విభజన జరిగిన నాటి నుంచి ఇక్కడ ప్రధాన ప్రాంతీయ పార్టీలైన తెలుగుదేశం, వైసీపీలు కేంద్రంలో ఉండే బీజేపీ వైపు నిలుస్తున్నాయి. 2014 ఎన్నికల్లో టీడీపీ నేరుగా బీజేపీతో పొత్తు పెట్టుకుని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. అదే సమయంలో ప్రతిపక్షంగా ఉ న్న వైసీపీ కూడా కేంద్రంలో ఉన్న బీజేపీకి అనేక సందర్భాల్లో మద్దతుగా నిలిచింది. ఇక నాడు ప్రారంభమయిన దోస్తీ నేటి వరకూ కొనసాగుతూనే ఉంది. 2014లో కేంద్రంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలను ఏర్పాటు చేసిన టీడీపీ, బీజేపీలు తర్వాత విభేదాలతో విడిపోయాయి. ఎన్డీఏ నుంచి టీడీపీ బయటకు వచ్చేసింది. 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడంతో నాడు బీజేపీని వ్యతిరేకించిన చంద్రబాబు దాదాపు ఐదేళ్లు ఢిల్లీకి వెళ్లలేదు. 2019 ఎన్నికల ఫలితాల తర్వాత బీజేపీ పట్ల టీడీపీ సాఫ్ట్ కార్నర్ గా వ్యవరిస్తూ వచ్చింది. అంతేకాదు టీడీపీకి చెందిన రాజ్యసభ సభ్యులు నలుగురు బీజేపీలోకి వెళ్లిపోయారు. ఇక అప్పటి నుంచి నాడు అధికారంలో ఉన్న వైసీపీ, ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ కూడా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి మద్దతిస్తూ వస్తుంది. 2018 లో జరిగిన ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకున్న టీడీపీ చివరకు 2019 లో ఫలితాల తర్వాత మాత్రం తిరిగి బీజేపీకి దగ్గరయ్యే ప్రయత్నం చేసింది. 2024లో తిరిగి టీడీపీ, జనసేన, బీజేపీలు కలసి పోటీ చేసి అధికారంలోకి రాగలిగాయి ఇక గత పదేళ్ల నుంచి ఏ ఎన్నికలో ఏ ఫలితం వచ్చినప్పటికీ, అలాగే కేంద్రంలో అధికారంలో ఉ న్న బీజేపీకి అవసరమైన సమయంలో టీడీపీ, వైసీపీలు నేరుగానే మద్దతు ప్రకటిస్తూ వస్తున్నాయి. ఒరకంగా చూడాలంటే టీడీపీ, వైసీపీలు రెండూ బీజేపీని శత్రువుగా చూడటం లేదు. రాష్ట్రాన్ని విభజించిన కాంగ్రెస్ కు మాత్రం దగ్గరయ్యే ప్రయత్నం చేయడం లేదు. అందుకే రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లోనూ, అలాగే కేంద్ర ప్రభుత్వం ఆమోదించే ప్రతి బిల్లును కూడా సమర్థించే పరిస్థితులు వచ్చాయి. అందరూ మిత్రులే. అదే పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో మాత్రం ఇటు ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్, అటు జాతీయ పార్టీ కాంగ్రెస్ వ్యతిరేకంగా ఉండగా, ఏపీలో మాత్రం భిన్నమైన రాజకీయ పరిస్థితులున్నాయి. భవిష్యత్ లోనూ ఇలాగే కొనసాగే అవకాశాలున్నాయి. ఎవరు అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా సపోర్టు మాత్రం బీజేపీకి ఇవ్వడం మాత్రం ఇక్కడ రివాజుగా మారింది. తాజాగా ఉప రాష్ట్రపతి ఎన్నికల్లోనూ వైసీపీ మద్దతు పలకడంతో మరొకసారి ఇది చర్చనీయాంశంగా మారింది.




# జ్వరాలపై అశ్రద్ధ వద్దు

గడిచిన కొన్ని రోజులుగా అధిక వర్షాలు, వరదలతో అతలాకుతల మైన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వ్యాధులు విజృంభించే ప్రమాదం ఉంది. వరద కష్టాల నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న ప్రజలను విష జ్వరాలు చుట్టుముడుతున్నాయి. ఎక్కడికక్కడ నీరు నిలిచిపోయి దోమలు వృద్ధి చెందుతున్నాయి. మలేరియా, డెంగీ, డయేరియా, విష జ్వరాలు తదితర వ్యాధులు వ్యాపిస్తున్నాయి. ప్రతి ఇంట్లో జ్వరపీడితులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. సెప్టెంబర్ నెలాఖరు వరకూ వర్షాకాలంలో వర్షాలు కురుస్తుండటం సహజమే. కానీ అకాల వర్షాలు, విపరీతమైన ఎండలు ఇటీవల కాలంలో కొంత అనారోగ్య వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. ఈనెల రెండో వారంలో కురిసిన వర్షాలతో జన జీవనం అతలాకుతలమైంది. ఈ క్రమంలో ప్రతిఒక్కరూ తమ ఆరోగ్య విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. వాతావరణంలో వచ్చిన మార్పులతో ఈ కాలంలో రోగ నిరోధక శక్తి బలహీనపడుతుంది. ఫ్లూ, దగ్గు జలుబు వంటి ఇతర వైరల్ ఇన్ఫెక్షన్లు రాకుండా అదనపు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ఉత్తమం. ఒక వేళ వస్తే వాటి నుంచి ఉపశమనం పొందే మార్గాలు, చిట్కాలను కూడా తెలుసుకోవటం మంచిది. వర్షాలు కురిసే సమయంలో వైరల్ ఇన్ఫెక్షన్లు, గొంతునొప్పి, దగ్గు, జలుబు లాంటివి సాధారణంగానే వస్తుంటాయి. వీటితోపాటుగా విష జ్వరాలు, ఫ్లూ, కడుపు నొప్పి సమస్యలు వంటి ఇన్ఫెక్షన్లు కూడా వస్తుంటాయి. ఈ కాలంలో వైరల్ ఇన్ఫెక్షన్ అనేది అత్యంత సాధారణ లక్షణం జ్వరం. సాధారణంగా శరీరం ఒక రకమైన బ్యాక్టీరియా లేదా వైరల్ ఇన్ఫెక్షన్‌తో పోరాడటానికి ప్రయత్నిస్తున్నదనే దానికి సంకేతం. ఈ వర్షాకాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లను అరికట్టడంలో సహాయపడే కొన్ని అంశాలను తెలుసుకుందాం.

బ్యాక్టీరియా వ్యాప్తిచెందకుండా : సరైన పరిశుభ్రత పాటించటం వల్ల వర్షాకాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లను నివారించొచ్చు. వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలి. తద్వారా బ్యాక్టీరియా వ్యాప్తి చెందకుండా ఉంటుంది. తినే ఆహారమే వైరస్‌లు, ఇన్ఫెక్షన్లను కల్గిస్తుంది. అందువల్ల వేడిగా ఉండే మంచి ఆహారాన్నే తీసుకోవాలి. రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారాన్ని తీసుకోవాలి. అపరిశుభ్ర వాతావరణంలో చాలా సూక్ష్మక్రిములు సంతానోత్పత్తి చేస్తుంటాయి. అందువల్ల పండ్లు, కూరగాయలు తాజావి తినటం ఎంతో మేలు. మిమ్మల్ని మీరు బాగా హైడ్రేటెడ్‌గా ఉంచుకోవాలి. ఇది ఎల్లప్పుడూ మీకు అనుకూలంగా పనిచేస్తుంది. ఆరోగ్యంగా ఉంచుతుంది. వ్యాధులు రాకుండా చేస్తుంది. బరువు తగ్గడానికి సహాయం చేయడంతోపాటుగా హైడ్రేటెట్‌గా ఉండటం జెర్మ్స్, ఇన్ఫెక్షన్లతో పోరాడటంతో సహాయపడుతుంది.

రోగ నిరోధక శక్తీ ముఖ్యమే : ఆరోగ్యకరమైన రోగ నిరోధకశక్తికి మంచి రాత్రి నిద్ర ముఖ్యం. నిద్రను కోల్పోవడం లేదా రోజుకు ఆరు గంటల కంటే తక్కువ నిద్రపోవటం వల్ల నిద్రలేమికి దారితీయొచ్చు. తద్వారా అలసటతో పాటు మీ శరీరాన్ని బలహీనంగా చేస్తుంది. అంటువ్యాధులు, వైరల్ ఫీవర్‌ను అంటుకునే అవకాశం కూడా చాలా ఉంటుంది.

కలుషిత ఆహార పదార్థాలకు దూరం హైడ్రేటెట్‌గా ఉండటం ఎంత ముఖ్యమో, నీరు స్వచ్ఛంగా, శుభ్రంగా ఉండేలా చూసుకోవటం కూడా అత్యంత ముఖ్యం. వంట చేయటానికి ముందు కూరగాయలు బాగా కడగాలి. పండ్లను తినేముందు శుభ్రంగా కడగాలి. స్ట్రీట్‌ఫుడ్ సాధ్యమైనంత వరకూ తినకుండా ఉండటం మేలు. జలుబు, జ్వరంతోపాటుగా అనారోగ్యంతో ఉన్నప్పుడు తాగునీరు, తినే ఆహారాన్ని పంచుకోవటం చేయరాదు. రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారాలను తీసుకోవాలి.

దోమలతో వ్యాప్తి చెందే జ్వరాలు: దోమకాటుకు గురవ్వటం ద్వారానే రక రకాల జ్వరాలు వ్యాప్తి చెందుతాయి. వాటి నివారణకు కూడా చర్యలు తీసుకోవటం ఉత్తమం. ప్రతిఒక్కరూ తమ ఇంటి ఆవరణలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఇంటిచుట్టూ, పరిసర ప్రాంతాల్లో మురుగునీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి. వర్షాల వల్ల పరిసరాల్లోని దోమల సంఖ్య బాగా పెరుగుతుంది. వీటివల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉంది. దోమలు కుట్టకుండా నిండుగా దుస్తులు ధరించాలి. దోమలు రాకుండా ఆపే పిపెల్లెంట్స్ కూడా వాడొచ్చు.

డెంగీ : ఇది ఏడెస్ దోమకాటు వల్ల వ్యాప్తి చెందుతుంది. ఈ దోమలు ఎక్కువగా నిల్వ ఉండే నీటిలో పెరుగుతాయి. వర్షపు నీటి గుంటలు, కూలర్‌లో మిగిలి పోయిన నీరు, పాతటైర్లు, కుండీలు లాంటి వాటిలో ఈ దోమలు నివాసం ఉంటాయి. పగటి పూట ఇవి ఎక్కువగా కుడ తాయి. తీవ్రమైనజ్వరం,తలనొప్పి (ముఖ్యంగా తలముందు భాగం లో), ఒళ్లునొప్పులు, వాంతులు లాంటివి డెంగ్యూ ప్రధాన లక్షణాలు, చర్మమంతా ఎరువు రంగులోకి మారే అవకాశం ఉంది. జ్వరం ఉధృతంగా రావడం, కళ్లు కదిలించలేని స్థితి, కండరాలు, కీళ్లనొప్పులు ఉంటాయి. శరీరంపై ఎర్రటి దద్దుర్లు వస్తాయి. వాంతి వచ్చినట్లు అవుతుంది. నోరుఎండిపోయి దాహంఎక్కువ అవుతుంది. మలేరియా : చలి, వణుకుతో కూడిన జ్వరం వస్తుంది. తలనొప్పి ఉంటుంది. రోజువిడిచిరోజు జ్వరం వస్తుంది.ఎక్కువగాచెమటలు పడుతుంటాయి.

మెదడువాపు : ఆకస్మికంగా జ్వరం వస్తుంది. విపరీతమైన తలనొప్పివస్తుంది. వాంతులు అవుతాయి. అపస్మారక స్థితిలోకి చేరోవటం, మూర్ఛలక్షణాలు కన్పిస్తాయి.

చికున్‌గున్యా : ఆకస్మికంగా జ్వరం రావటం, తలనొప్పి, కీళ్లనొప్పులు, ఒళ్లు నొప్పులు వస్తుంటాయి.

స్క్రబ్‌టైఫస్ : ఈ జ్వరం తాజాగా బాగా విస్తరిస్తోంది. విపరీమైన జ్వరం, విపరీతమైన నొప్పులు, ప్లేట్‌లెట్లు పడిపోవటం జరుగుతుంది. పైన పేర్కొన్న జ్వరాలకు సంబంధించి డాక్టరు సూచించిన మందులను వాడితే రెండోమూడు రోజుల్లో తగ్గిపోతాయి. డెంగ్యూ, స్క్రబ్‌టైఫస్ రోగాలు తగ్గటానికి కొంచెం సమయం పడుతుంది వర్షాలు–వరదల సమయంలో జ్వరం, జలుబు, గొంతునొప్పి, దగ్గు నుంచి ఆయాసం వంటి సమస్యలు వస్తాయి. వీటినివారణ,అరికట్టడానికి కొన్నిజాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది.

ఇవి పాటించటం మేలు: జ్వరం వచ్చినప్పుడు ఆలస్యం చేయకుండా సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించాలి. శరీరం డిహైడ్రేషన్‌కు గురికాకుండా సరైన మోతాదులో నీటిని తాగాలి. మంచి ఆహారాన్ని తీసుకోవాలి. రోగికి తగినంత విశ్రాంతి ఇవ్వాలి. తేలికపాటి ఆహారం ఇవ్వాలి. రోగి ఆందోళనకు గురికాకుండా చూసుకోవాలి. డాక్టర్లు సరైన వైద్య పరీక్షలు చేసి ఇచ్చిన మందులను వాడితే తగ్గిపోతాయి. దోమలు కుట్టకుండా దోమతెరలు, రిపెల్లెంట్లు ఉపయోగించాలి. ఫాస్ట్‌ఫుడ్ జోలికెళ్లకుండా ఉండటమే మంచిది. మాస్క్ ధరించాలి. క్లోరినేషన్ చేసిన, గంజి, పళ్లరసాలు తాగాలి. ఓఆర్ఎస్ ద్రావణాన్ని గంట గంటకు తీసుకోవాలి.

## జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో నాలుగు పథకాలు సాధించిన మందమర్రి పట్టణ యువకుడు




**మందమర్రి, తెలంగాణ దిశ :** జాతీయస్థాయిలో నిర్వహిం చిన బాడీ బిల్డింగ్ పోటీల్లో మందమర్రి పట్టణానికి చెందిన యువకుడు విష్ణు నాలుగు మెడల్స్ ను సొంతం చేసుకున్నాడు ఈ సందర్భంగా పట్టణ ఎస్సై రాజశేఖర్, జీకే జిమ్ కోచ్ యజమానులను మెడల్ సాధించిన పేగంబరం విష్ణు అభినందిస్తూ సన్మానించారు. ఈ సంద ర్భంగా ఎస్ఐ రాజశే ఖర్ మాట్లాడుతూ.. హైదరాబాదులో జరిగిన జాతీయ స్థాయి ఐసిఎన్ బిల్డింగ్ కేటగిరీలలో జీకే ఫిట్నెస్ హబ్ యూని సెక్స్ జిమ్ ట్రైనర్ విష్ణు నాలుగు పథకాలను సాధించాడని నేటి యువతకు పేగంబరం విష్ణు మార్గదర్శకుడని అన్నారు యువత ఫిజికల్‌ఫిట్నెస్ పై దృష్టి సారించాలని భవిష్యత్తులో ఎంతో ఉపయోగప డుతుందని అన్నారు. ఈ సందర్భంగా పథకాల విజేత విష్ణు మాట్లాడుతూ పట్టణంలోని జీకే ఫిట్నెస్ హబ్ యూని సెక్స్ జిమ్ వలననే ఫిట్నెస్ సాధించి బాడీ బిల్డింగ్ లో పథకాలు సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా జిమ్ యజమానులు బింగి రాజన్న, వినయ్ కుమార్, శివ లను ఎస్ఐ తదితరులు అభినందించారు.

## ప్రజా సమస్యల కోసం నిరంతర పోరాటం సురవరం కు నివాళి అర్పించిన నేతలు

**హైదరాబాద్, తెలంగాణ దిశ :** కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సురవరం సుధాకర్‌రెడ్డి పనిచేశారని విశ్రాంత సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. వారి ఇబ్బందులపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ– సభ్యుడిగా నివేదికలు ఇచ్చారని గుర్తుచేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో విద్యార్థులతో కలిసి ఉద్యమాలు చేపట్టారని తెలిపారు. తనకు కూడా వామపక్ష భావజాలం పట్ల అభిమానం ఉందని పేర్కొన్నారు. సురవరం ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడిపారని కొనియాడారు. రవీంద్రభారతిలో దివంగత సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్య దర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశి వరావు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు– చేశారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ప్రొఫెసర్ హరగోపాల్, గుమ్మడి నర్సయ్య పాల్గొన్నారు. దశాబ్దానికిపైగా సురవరం, తాను కలిసి కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లినట్లు– బీవీ రాఘవులు తెలిపారు. అనేక పోరా టాలు, ఉద్యమాల్లో కలిసి పని చేసినట్లు– వివరించారు. సురవరం గొప్ప ప్రజాస్వామిక వాది అని కొనియాడారు. ఆయన లేని లోటు– పూడ్చలేనిదని పేర్కొన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కమ్యూనిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తాను ఎన్ఎస్‌యూఐ నాయకుడిగా ఉన్నప్పుడు తొలిసారి సురవరం సుధాకర్‌రెడ్డిని కలిసినట్లు– టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు.

# టీఆర్ నెంబర్ తో చలాన్లకు చెక్

**నిజామాబాద్, తెలంగాణ దిశ :** తెలంగాణలో ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధ నలను తప్పనిసరిగా పాటించాలి. నిబంధనలు ఉల్లంఘిస్తే చలాన్లతో పాటు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉంటుంది. వాహనం రోడ్డుపైకి వచ్చిన తర్వాత ఎప్పుడు, ఎక్కడి నుంచి ప్రమాదం ఎదురవుతుందో ఎవరూ ఊహించలేరు. మనం జాగ్రత్తగా నడిపినా.. ఎదుటి వ్యక్తి అజాగ్రత్తగా నడిపితే ప్రమాదం తప్పదు. ఇలాంటి సంఘటనల్లో ప్రాణనష్టం, ఆస్తినష్టం జరుగుతుంది. అయినప్పటికీ కొంతమంది నిబంధనలు ఉల్లంఘించడమే కాకుండా, ట్రాఫిక్ చలాన్ల నుండి తప్పించుకోవడానికి నంబర్ ప్లేట్‌లను మార్చి మోసాలకు పాల్పడుతున్నారు. ఈ ట్రిక్స్ వాడటం చట్టవిరుద్ధం మాత్రమే కాకుండా... పట్టుబడితే కఠిన చర్యలు తప్పవు.తెలంగాణ రాష్ట్రంలో ట్రాఫిక్ పోలీసులు తనిఖీలను పెంచారు. వాహనదారుడు మితిమీరిన వేగంతో వెళ్లడం, సిగ్నల్ జంపింగ్ వంటి తప్పిదాలకు పోలీసులు నేరుగా జరిమానాలు విధిస్తున్నారు. అయితే.. కొంతమంది వాహనదారులు ఈ చలాన్లను తప్పించుకోవడానికి వింత పద్ధతులు అవలంబిస్తున్నారు. వాహన నంబర్ ప్లేట్లను మార్చడం.. వాటిలో నుంచి ఒక అంకె తొలగించడం.. వాటి స్థానంలో రాజకీయ నినాదాలు లేదా నేతల పేర్లు రాయడం లాంటి పనులు చేస్తున్నారు. పట్టుబడినపుడు సమాధానం చెప్పలేక ఇబ్బందులు పడుతున్నారు.ఇక మరికొందరు నంబర్ స్పష్టంగా కనిపించకుండా పేపర్ అంటించడం, మట్టి రాసేయడం, వెనక్కి తిరిగి కాళ్లు పెట్టడం లేదా చేతులు కప్పేయడం వంటి ప్రమాదకర చర్యలకు కూడా వెళ్తున్నారు. ఈ ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో వాహనం ఒక్కసారిగా బ్యాలెన్స్ తప్పి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఒక నంబర్‌లో సగ భాగం మాత్రమే కనిపించేలా దాచేస్తే పోలీసులు వెతికినా యజమాని ఎవరో కనుక్కోలేని స్థితి వస్తోంది. ఇలాంటి పనులకు పాల్పడుతూ చాలా మంది ట్రాఫిక్ చలాన్ల నుంచి తప్పించుకుంటున్నారు.కొత్త వాహనం కొన్నప్పుడు మొదట తాత్కాలిక టీఆర్ నంబర్ వస్తుంది. నెలలో శాశ్వత రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. కానీ కొందరు ఏళ్ల తరబడి టీఆర్ నంబర్‌తోనే వాడుతున్నారు. ఈ టీఆర్ నంబర్ ద్వారా అయితే చలాన్లు విధించే అవకాశం ఉండదు అనే కారణంగా ఇలాంటి పనులు చేస్తున్నారు. అయితే ఇలాంటి వారిని పోలీసులు గుర్తించినప్పుడు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల బాన్సువాడలో పెద్ద మోసం బయటపడింది. హైదరాబాద్ నుంచి దొంగతనం చేసిన వాహనాలను తక్కువ ధరకు స్థానికులకు అమ్మేశారు.పత్రాలు లేకపోయినా చవకైన ధరకు వాహనం వస్తుందని నమ్మిన వారు మోసపోయారు. తనిఖీల్లో ఆ వాహనాలు పట్టుబడటంతో పోలీసులు అసలు కథ బయటపెట్టారు. అధికారులు ప్రజలకు హెచ్చరిక జారీ చేస్తూ.. పత్రాలు సరిగా లేని వాహనాలు కొనకూడదని సూచించారు. బాన్సువాడ సీఐ అశోక్ మాట్లాడుతూ.. వాహనాల తనిఖీలు కఠినంగా కొనసాగుతున్నాయి.. నిబంధనలు అతిక్రమించిన వారికి జరిమానాలు తప్పవు.. పత్రాలు లేకుంటే వాహనం స్వాధీనం చేసుకుంటాం.. నంబర్ తప్పు అయితే నేరుగా కేసు నమోదు చేస్తా అని స్పష్టం చేశారు. ఎక్కువగా ట్రాఫిక్ చలాన్లు పెండింగ్‌లో ఉంటే లైసెన్స్ రద్దు చేస్తామన్నారు.

# క్లీన్.. గ్రీన్..అండ్ కట్

హైదరాబాద్, తెలంగాణ దిశ: మానవాళి మనుగడకు చెట్లు చాలా ముఖ్యం.. హైదరాబాద్ నగరం కాంక్రీట్ జంగల్ గా మారిపోయింది.. హైదరా బాద్ శివారు ప్రాంతంలో కూడా అభివృద్ధి చెందడంతో అక్కడ కూడా పచ్చని చెట్లు కనుమరుగవుతున్నాయి..కొన్ని ప్రాంతాలలో అభివృద్ధి, రోడ్ల విస్తరణ పేరుతో చెట్లు నరికేస్తున్నారు..ఇప్పుడు ఇక్కడా అదే జరుగుతోంది..నగర శివారు ప్రాంతం? శంషాబాద్ ఎయిర్ పోర్ట్ 44 కర్నూల్ రోడ్డు నుంచి పెద్ద గోల్కొండ సెంటర్ వరకు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. అందుకే రోడ్డుకిరువైపులా ఉన్న చెట్లను తొలగిస్తున్నారు. ఇప్పటికే నగరం కాలుష్యకారకాలతో నరకం గా మారింది. కనీసం శివారు ప్రాంతాలైనా చెట్లతో మంచి ఆరోగ్య వాతావరణంతో కనిపిస్తుండేది. కానీ ఇప్పుడా పరిస్థితి లేకుండా పోయిందంటున్నారు స్థానికులు. అభివృద్ధి పేరుతో ఇష్టారీతిన ప్రకృతి విధ్వంసం జరుగుతోందని, రోజూ ఈదారిన వెళ్తుంటే?ఆచెట్లు ఎంతో ఆహ్లాదకరంగా కనిపించేవని, చల్లటి గాలిని ఇస్తూ ఆరోగ్యానికి రక్షణ కవచంలా ఉన్న ఈచెట్లు కనుమరుగైపోతున్నాయంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారుఇంత హడావుడిగా ఎందుకు నరికేస్తున్నారంటే..ఔఊ 44 కర్నూల్ రోడ్డు నుంచి పెద్ద గోల్కొండ సెంటర్ ఏడు కిలోమీటర్ల వరకు రోడ్డు విస్తరణ ఉంది.. 40 అడుగుల ఉన్న రోడ్డును 100 అడుగుల రోడ్డుగా మారుస్తున్నారు..అందుకే ఈనరికివేత. ఓకేఅభివృద్ధి ముఖ్యమే కానీ, చెట్లను కాపాడడం అంతకుమించి ముఖ్యం.. వేసవికాలం, వర్షాకాలంలో చెట్లు మనిషికి ఎంత ఉపయోగపడ తాయో అందరికి తెలుసు. అలాంటి చెట్లను నరికితే భవిష్యత్ ఎంత భయంకరంగా ఉంటుందో కూడా తెలుసు అయినా సరే అధికారులు చాలా ఈజీగా నరికేసుకుంటూ పోతున్నారు. చెట్లను తొలగించడం తప్పనిసరైతే..నరకడం కంటే లేటెస్ట్ టెక్నాలజీతో మరోచోట వాటిని తరలించి బతికించొచ్చు కదా అన్నది.నరుకుతున్న చెట్లు ఇప్పటివి కావు. పాతిక ముప్పైఏళ్ల వయసున్నవి. ఇలాంటి చెట్లు పెంచాలంటే మరో పాతికేళ్లు ఆగాలి. కానీ వాటిని చిటికెలో నరికేస్తోంది మన అధికార గణం. చెట్లను నరికేందుకు ఖీడః డిపార్ట్మెంట్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌ను కన్సల్ట్ అయింది. అక్కడ్నుంచి పర్మిషన్ కూడా ఇచ్చారని చెబుతున్నారు అధికారులు.అటవీశాఖ రెండు వైపులా పరిశీలించి ట్రీ ప్రొటెక్షన్ కమిటీకి సిఫార్సు చేశామని. ట్రీ ప్రక్షన్ కమిటీ ఇన్స్పెక్షన్ చేసి ట్రాన్స్ లోకేషన్ ద్వారా చెట్టుని వేరేచోట నాటడం,
రిటెన్షన్ అంటే చెట్టును ఎక్కడ ఉందో అక్కడే ఉంచడం, ట్రీ ఫెల్లింగ్ అంటే చెట్టుని పూర్తిగా తొలగించడం లాంటి వాటికి అనుమతులు కూడా ఇచ్చింది. అయితే కొన్నింటిని ఒకచోటు నుంచి వేరే చోటకి తరలించినా బతకవనీ, అన్నిరకాలుగా చెక్ చేశాకే వీటిని తొలగిస్తున్నామంటోంది అటవీశాఖఅధికారులు అంతా ప్రాపర్‌గానే చేస్తున్నట్టు కనిపిస్తున్నా..ఇక్కడ చూస్తే మొత్తం తొలగిస్తున్నారు
తప్ప, ట్రాన్స్ లోకేషన్ లాంటి చర్యలు అధికారులు తీసుకోవడంలేదంటున్నారు స్థానికులు. ఎంతో ఏపుగా పెరిగిన ఏంటని ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి పేరుతో పృకృతి విధ్వంసం చేస్తే భవిష్యత్ అంతా భయంకరంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

# అసిడిటీ ఇలా దూరం



ఉరుకుల పరుగుల జీవితంలో పడి.. సమయానికి తినలేకపోతున్నారు. బయటి తిండి, మారుతున్న ఆహారపు అలవాట్లతో.. 'అసిడిటీ' బారినపడుతున్నారు. కడుపులో మంట, కడుపుబ్బరం, హార్ట్‌బర్న్ లాంటి సమస్యలతో సతమతం అవుతున్నారు. ఇలాంటి సమయంలో కొందరు దుకాణాల్లో దొరికే అసిడిటీ రెగ్యులేటర్లను ఆశ్రయిస్తుంటారు. ఇన్‌స్టంట్ రిలీఫ్ పొందుతుంటారు. అయితే, ఇలా అసిడిటీ రెగ్యులేటర్లను రెగ్యులర్‌గా వాడితే ఆరోగ్యానికి హానికరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అసిడిటీ సమస్యలు గతంలోనూ ఉండేవి. కానీ, అప్పటివాళ్లు జీలకర్ర, అల్లం, సోంపు, పెరుగు లాంటివి తీసుకొనేవారు. సహజసిద్ధమైన ఈ ఉత్పత్తులు అసిడిటీని తగ్గించడంతోపాటు ఆరోగ్యానికీ హామీ ఇచ్చేవి. కానీ, ఇప్పుడు కాలం మారింది. ఇప్పటివాళ్లు అప్పటికప్పుడే ఉపశమనం పొందడానికి మార్కెట్లలో లభించే యాంటాసిడ్లను ఆశ్రయిస్తున్నారు. ఇవి కొన్ని నిమిషాల్లోనే కడుపు మంటను తగ్గిస్తాయి. కానీ, కొందరు వీటిని రెగ్యులర్‌గా వాడుతుంటారు. అలాంటి వాళ్లలో.. ఈ అసిడిటీ రెగ్యులేటర్లు ప్రమాదకరంగా పరిణమిస్తాయి. పేగుల ఆరోగ్యంతోపాటు జీర్ణవ్యవస్థనూ దెబ్బతీస్తాయి. పరిశ్రమలో తయారయ్యే అసిడిటీ రెగ్యులేటర్లలో సిట్రిక్ యాసిడ్, సోడియం బైకార్బొనేట్ లాంటివి కలుపుతారు. ఇవి కడుపులో సహజంగా ఉత్పత్తయ్యే ఆమ్లాలపై ప్రభావం చూపుతాయి. వాటి ఉత్పత్తి తగ్గుతుంది. దీర్ఘకాలంపాటు వాడితే.. జీర్ణ వ్యవస్థ కుంటుపడుతుంది. వాడాలని నిపుణులు సూచిస్తున్నారు. వీటికి బదులుగా.. సహజసిద్ధమైన యాంటాసిడ్లను వాడటం మంచిదని చెబుతున్నారు. ఆహారం జీర్ణం కావడాన్ని వేగవంతం చేయడంలో.. ఆపిల్ సైడర్ వెనిగర్, అజ్వైన్, అల్లం, రాక్ సాల్ట్ సమర్థంగా పనిచేస్తాయి. భోజనానికి ముందు వీటిని కొద్దిగా తీసుకుంటే.. జీర్ణవ్యవస్థ చురుగ్గా మారుతుంది. ఇక భోజనాన్ని బాగా నమిలి తినడం, చల్లని నీటిని దూరం పెట్టడం కూడా మంచి అలవాటు. కొబ్బరి నీళ్లు, మెంతి నీళ్లతోపాటు హెర్బల్ టీ కూడా.. గ్యాస్, కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తాయి. జీర్ణక్రియను వేగవంతం చేసి.. అసిడిటీని తరిమేస్తాయి.

## లక్ష్మీదేవిపల్లిలో ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ

లక్ష్మీదేవిపల్లి, తెలంగాణ దిశ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల ముసాయిదా జాబితాపై వివిధ రాజకీయ పార్టీల నాయకుల నుంచి అధికారులు అభ్యంతరాలు స్వీకరించారు. ఎంపీడీఓ టి.అంకుబాబు, ఎంపీఓ శ్రీనివాస రావు మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా, మరియు పోలింగ్ స్టేషన్ల ముసాయిదాపై సమావేశంలో చర్చించారు. పోలింగ్ బూత్‌లు, వార్డుల వారీగా ఓటర్ల ముసాయిదా జాబితాను వివరించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకంగా తెలుపాలని కోరారు. ఈ సమా వేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ గౌస్, ఎండీ హస్మర్ ఖాన్, సీపీఐ నుండి లక్ష్మీపతి, సీపీఎం నుండి కోబాల్, బీఆర్ఎస్ నుండి కొట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సాదాబైనామాలకు లైన్ క్లియర్




హైదరాబాద్, తెలంగాణ దిశ : సాదా బైనామాల క్రమబద్ధీకరణ కోసం కొన్నేళ్లుగా ఎదురుచూస్తున్న వారికి గుడ్ న్యూస్ వచ్చేసింది. జీవో 112ను అమలును నిలిపివేస్తూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు ఎత్తివేసింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో సాదా బైనామాల దరఖాస్తులకు మోక్షం కలగనుం ది.రాష్ట్రంలో సాదా బైనామాల క్రమబద్ధీకరణ కోసం 2020లో నాటి బీఆర్ఎస్ సర్కార్? జీవో 112ను జారీ చేసింది. ఈ జీవోను సవాల్ చేస్తూ హైకోర్టులో పిల్ దాఖలు కాగా? మధ్యంతర ఉత్తర్వులు జారీ అయ్యాయి. అప్పట్నుంచి ఈ ప్రక్రియపై విచారణ కొనసాగుతూనే ఉంది. అయితే గతంలో ఇచ్చిన ఉత్తర్వులను ఎత్తివేస్తూ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. సాదాబైనామాల క్రమబద్ధీకర ణ – చాలా ఏళ్ల క్రితం లేదా పూర్వపు రోజుల్లో కొందరు ఇతరుల నుంచి భూమిని కొనుగోలు చేసినప్పుడు కేవలం కాగితాలపై ఒప్పం దాలు రాసుకునేవారు. దానిపై సంతకాలు మాత్రమే ఉండాలి. వీటికి ఎలాంటి చట్టబద్ధత ఉండదు. అధికారికంగా ఎలాంటి రిజిస్ట్రేషన్ పత్రాలు కూడా ఉండవు. వీటినే సాదాబైనామాలు అంటారు. ఇలా రిజిస్ట్రేషన్ పత్రాలు లేకుండా సాగు చేసుకుంటున్న వారికి పలు రకాలుగా ఇబ్బందులు వస్తున్నాయి. ఇలాంటి అంశాలపై దృష్టిపెట్టిన అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సాదాబైనామాల క్రమబద్ధీకరణను తెరపైకి తీసుకొచ్చింది. ఇలాంటి భూములనూ రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వీలు కల్పించాలని నిర్ణయించింది. 2014 జూన్ 2వ తేదీ ముందు వరకున్న సాదాబైనామా కొనుగోళ్లను 2016లో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం తొలిసారిగా క్రమబద్ధీకరించింది. అప్పట్లో 12.64 లక్షల దరఖాస్తులు అందాయి. వెరిఫికేషన్ తర్వాత 6 లక్షలకుపైగా దరఖాస్తులకు ఆమోదముద్ర పడింది. ఇక సాదా బైనామాల క్రమబద్ధీకరణ కోసం మరోసారి అంటే,,, 2020 అ క్టోబరులో రాష్ట్ర ప్రభుత్వం జీవో 112ను ఇచ్చింది. 2020 లో ప్రభుత్వం విధించిన గడువులోగా 9 లక్షలకుపైగా దరఖాస్తులు అందాయి. నాటి ప్రభుత్వం ఇచ్చిన జీవో 112ను సవాల్ చేస్తూ నిర్మల్ జిల్లాకు చెందిన షిండే దేవిదాస్ ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్) దాఖలు చేశారు. పిల్ పై విచారించిన న్యాయస్థానం? ధరణి చట్టంలో నిబంధన లేకుండా క్రమబద్ధీకరణ చేపట్టడం సరికాదంటూ 2020 నవంబరు 11న స్టే ఉత్తర్వులు జారీ చేసింది. అప్పట్నుంచి సాదాబైనామాల ప్రక్రియకు బ్రేక్ పడగా? విచారణ కొనసాగుతూ వచ్చింది. ఆర్వోఆర్ చట్టం- 1971 రద్ద కావటంతో పాటు కొత్తగా భూభారతి చట్టం అమల్లోకి వచ్చినందున ఈ స్టే ఉత్తర్వులను ఎత్తివేయాలని ప్రభుత్వం తరపు న్యాయవాదులు కోర్టులో వాదనలు వినిపించారు. దీనిపై తాజాగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది.ప్రభుత్వం తరపున న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ?. 2014కు ముందు 12 ఏళ్లుగా సాదా బైనామాల కింద కొనుగోలు చేసిన భూములను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని వాదించారు. ప్రస్తుతం కొత్తగా భూ భారతి చట్టం తీసుకువచ్చామని పేర్కొన్నారు. ఇందులో సెక్షన్ 6 ప్రకారం 2014కు ముందు 12 ఏళ్లపాటు భూమి స్వాధీనంలో ఉన్నవారికి క్రమబద్ధీకరణ చేయాలని నిర్ణయించినట్లు వివరించారు. ఇరువైపు వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం?గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేసింది. దీంతో సాదా బైనామాల దరఖాస్తులకు మోక్షం కలిగినట్లు అయింది. ఈ తీర్పుపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మ ంత్రి పొంగులేటి స్పందించారు. ఈ తీర్పు లక్షలాది మంది పేద ప్రజల కలలను సాకారం చేస్తుందని అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 9.26 లక్షల దరఖాస్తులు పరిష్కారం కాకుండా పోయాయని చెప్పారు. సన్న, మధ్య తరగతి రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని భూభారతి చట్టంలో స్పష్టమైన నిబంధనలను పొందుపరిచామని చెప్పారు. సాదాబైనామాల దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు.

# ఆదుకుంటున్న ఆశ్రయ ఆకృతి

హైదరాబాద్, తెలంగాణ దిశ : సమాజంలో వినికిడి లోపంతో బాధపడుతున్న వారికి సహాయం చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో పనిచేస్తున్నాయి. అయితే, వారికి అవసరమైన వైద్యం వారి ఇంటి వద్దకే చేర్చేందుకు ఆశ్రయ ఆకృతి అనే స్వచ్ఛంద సంస్థ ఒక విప్లవాత్మకమైన అడుగు వేసింది. ఆరోగ్య రంగంలో సేవలు అందిస్తున్న ఆప్టమ్ ఇండియా సంస్థ సహకారంతో ఆశ్రయ ఆకృతి స్వచ్ఛంద సంస్థ మొబైల్ హియరింగ్ క్లినిక్‌ను ప్రారంభించింది. అన్ని అత్యాధునిక సదుపాయా లతో ఉన్న ఈ క్లినిక్, హైదరాబాద్‌లోని వెనుకబడిన వర్గాల గడప వద్దకే వెళ్లి చెవి, ముక్కు, గొంతు సంబంధిత వైద్య సేవలను అందించనుంది. ఈ మొబైల్ క్లినిక్ ద్వారా ఆధునిక వైద్య పరికరాలు, వినికిడి పరీక్షలు, ప్రారంభ దశలోనే సమస్యలను గుర్తించడం, సరైన సమయంలో చికిత్స అందించడం వంటి కీలక సేవలు అందుబాటులోకి వస్తాయి. ఈ వినూత్న కార్యక్రమం వినికిడి సమస్యలతో బాధపడుతున్న వారి జీవన నాణ్యతను మెరుగుపరచడమే కాకుండా, ఆరోగ్య రంగంలో ఉన్న అంతరాలను తగ్గించడంలో కూడా కీలక పాత్ర పోషించనుంది. ఆప్టమ్ హైదరాబాద్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఆశ్రయ ఆకృతి వ్యవస్థాపకుడు డి.పి.కె. బాబు, ఆప్టమ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ ఉమా రత్నం కృష్ణన్ గారు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు కమ్యూనిటీ స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించనున్నారు. ఈ శిబిరాల్లో పేదలు, అవసరం ఉన్నవారు ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవచ్చు. అలాగే, నిపుణులైన ఈఎన్‌టి వైద్యుల నుంచి సలహాలు, సూచనలు పొందవచ్చు. ఈ సందర్భంగా మాట్లాడిన డి.పి.కె. బాబు “ఒక చిన్నారి వినికిడి శక్తిని పొందినప్పుడు వారి ప్రపంచమే ఎలా మారిపోతుందో ఆశ్రయ ఆకృతిలో మేం చూశాం. విద్య, స్నేహాలు, భవిష్యత్తు అవకాశాల కోసం కొత్త తలుపులు తెరుచుకుంటాయి. ఈ మొబైల్ హియరింగ్ క్లినిక్ ఆప్టమ్ ఇండియాతో కలిసి ఈ కలను నిజం చేయడానికి హృదయపూర్వకమైన అడుగు. మా లక్ష్యం కేవలం వినికిడి సమస్యలను గుర్తించి చికిత్స చేయడం మాత్రమే కాదు, వారికి ఆశ, గౌరవం, ఆత్మవిశ్వాసాన్ని తిరిగి తీసుకురావడమే” అని అన్నారు. ఆప్టమ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ ఉమా రత్నం కృష్ణన్ మాట్లాడుతూ, “అర్థవంతమైన మార్పు తీసుకురావడంలో భాగస్వామ్య శక్తిపై మాకు నమ్మకం ఉంది. మా 'ఇన్ ఇండియా, ఫర్ ఇండియా' అనే నినాదంతో, మా సిఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా నాలుగు లక్షల మందికి పైగా ప్రత్యక్షంగా, దాదాపు పది లక్షల మందికి పరోక్షంగా సేవలు అందించగలిగాం. ఆశ్రయ ఆకృతితో మా భాగస్వామ్యం ఈ లక్ష్యానికి నిదర్శనం.

# కేసీఆర్ కట్టిన ప్రాజెక్టుల వల్లే రైతులకు తీవ్ర నష్టం

**-బ్యారేజీలు కట్టకముందు నీటి ప్రవాహం ఎప్పుడు ఆటంకం కలిగించలే**
**-మంత్రి శ్రీధర్ బాబును విమర్శిస్తే ఊరుకోము**
**-పుట్ట మధు వ్యాఖ్యలను ఖండించిన మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు**




**మంథని, తెలంగాణ దిశ :** బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ కట్టిన ప్రాజెక్టుల వల్ల నీటి ప్రవాహం పెరిగి రైతులకు తీవ్ర నష్టం జరుగుతుం దని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. మంథని పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మంథని మాజీ సర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, మాజీ ఎంపీపీ కొండ శంకర్ లు మాట్లాడుతూ మీరు కట్టిన బ్యారేజ్ ల వల్లే ఇలా జరుగుతున్నాయని, మీరు బ్యారేజీలు కట్టకముందు నీరు ప్రవాహం ఎప్పుడైనా ఆటంకం కలిగిందా, ఎప్పుడైనా పొలాలు మునిగాయ అని ప్రశ్నించారు. వర్షాకాలం లోపల వర్షాలు పడితే విపత్తు అనేది వస్తది దాని రాజకీయం చేయడం సిగ్గుచేటన్నారు. నువ్వు ఏ రోజైనా అధికారంలో ఉన్నప్పుడు వరదలు వస్తే, మంథని ప్రజలను పరామర్శించావా, నువ్వు ఏ విధంగానైనా వాళ్లకి సహాయం పడ్డావా అని ప్రశ్నించారు. మా నాయకుడు మేం అందరం కలిసి వరదలు వస్తే, వారికి ఏదైనా సమస్య వస్తే, మేమంద రం కలిసికట్టుగా ఉండి పరామర్శించామన్నారు. మేం ఖచ్చితంగా ప్రజల లోపట సేవ చేస్తాం మా నాయకుడు, మేం ఖచ్చితంగా ప్రజలలో కూడా నిలబడే తీరుతాం వారికి ఏ సమస్య వచ్చినా మేము అండగా ఉంటామని అన్నారు. మా నాయకుడు శ్రీధర్ బాబునినీ నోటికిఎంత వస్తే అంత మతిభ్రమించి మాట్లాడుతున్నావ్, మంథని నియోజకవర్గంలో ఉన్న మా కాంగ్రెస్ పార్టీ నాయకులను, మా కార్యకర్తలను కూడా అంటున్నావ్, నువ్వు ఇంకొకసారి మా నాయకుడిని గాని, మా కార్యకర్తలని గాని నీ నోటికి ఎంత వస్తే అంత మాట్లాడితే ఊరుకోబోమని తస్మాత్ జాగ్రత్త పుట్ట మధు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముసుకుల ప్రశాంత్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోటీకార్ కిషన్ జి, మంథని మండల యూత్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, మాజీ సర్పంచులు నాగుల రాజయ్య, దొరగొల్ల శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి అక్కపాక సదయ్య, పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు మంథని శ్రీనివాస్, గుండా రాజు, రొడ్డ రాజేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీధర్ రెడ్డి హత్యకు కుట్ర..?

నెల్లూరు, తెలంగాణ దిశ :రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హత్యకు రౌడీషీటర్లు ప్లాన్ చేసిన విషయం బయటపడింది. రౌడీషీటర్ శ్రీకాంత్ కు ప్రధాన అనుచరుడైనజగదీష్ అనేవ్యక్తి సహచరమిత్రులతో మాట్లా డుతున్న వీడియో వైరల్‌గా మారింది. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేను చంపేస్తే డబ్బే డబ్బు అంటూ వారు మద్యం మత్తులో మాట్లాడుకుం టున్న వీడియో వైరల్ అయింది. దీంతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హత్యకు కుట్ర జరిగినట్లు తేలిందని పోలీసులు భావిస్తున్నారు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల రౌడీషీ టర్ శ్రీకాంత్‌కు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పెరోల్‌కు సంబంధించి సిఫార్సుకూడా చేసిన సంగతితెలిసిందే. అయి తే నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని చంపించాలను కుంటున్నదెవరు? వారికి డబ్బులు ఇస్తామన్నది ఎవరుఅన్నది పోలీసు ల విచారణలో తేలనుంది. అయితే కోటంరెడ్డి అనుచరులు మాత్రం తమ ఎమ్మెల్యేను హత్య చేయడానికి వైసీపీ ముఖ్యనేత ఒకరు ప్లాన్ చేశారని చెబుతున్నారు. శ్రీధర్ రెడ్డిని హత్యచేస్తే డబ్బే డబ్బు అంటూ మద్యం మత్తులోమాట్లాడిన వీడియో ఒకటి సోషల్ మీడియా లో వైరల్‌అయింది. అయితే ఆ వీడియోలో ఎవరిపేర్లు వినిపించలే దు. దీనిపై కోటంరెడ్డి అనుచరులు మాత్రం వీరి వెనక వైసీపీ నేతలు ఉన్నారని చెబుతుండటంతో సింహపురి రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఈ వీడియోపై కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కూడా స్పందిం చారు. ఈ వీడియో విషయం తన దృష్టికి వచ్చిందని, అయితే తనను చంపేందుకు వైసీపీ నేతలు కొందరు కుట్ర చేశారన్న అనుమానాలు కలుగుతున్నాయని ఆయన మీడియాతో చెప్పారు. దీనిపై నెల్లూరు జిల్లా ఎస్పీకూడా స్పందించారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ వీడియోను చూశామని, రౌడీ షీటర్ శ్రీకాంత్ అనుచరుడు జగదీష్ ఈ వ్యాఖ్యలు చేయడం వెనక ఎవరున్నారన్న దానిపై తాము దర్యాప్తు చేస్తామని చెబుతున్నారు. నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షిస్తామని చెప్పారు. నెల్లూరు ఎమ్మెల్యే కోటంరెడ్డి హత్యకు కుట్ర చేసిందెవరు? వారి ప్లాన్ వెనక ఉన్నదెవరు? అన్నదాని పై దర్యాప్తుచేస్తా మని అంటున్నారు. మద్యం మత్తులో హత్య ప్రణాళికపై చర్చించిన జగదీష్, మహేష్, వినీత్ లను పట్టుకుంటే తప్ప అసలు విషయాలు తెలియవు.

# కర్ణాటక-తెలంగాణ మధ్య మరో ట్రైన్




**హైదరాబాద్, తెలంగాణ దిశ :** దేశంలో కొత్తగా నాలుగు ప్రధాన రైల్వే ప్రాజెక్టులు రానున్నాయి. దీని ద్వారా భారతీయ రైల్వే లైన్లలో కొత్తగా 565 కిలోమీటర్లు చేరనున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షత న జరిగిన కేంద్ర మంత్రివర్గం సమావేశంలో ఈ మేరకు ఆమోదం లభించింది. కనెక్టివిటీ, సరుకు రవాణా, ప్రాంతీయ అభివృద్ధిని పెంచే లక్ష్యంతో సుమారు రూ.12,328 కోట్ల విలువైన నాలుగు ప్రధాన రైల్వే ప్రాజెక్టులను కేబినెట్ ఆమోదించింది. ఈ ప్రాజెక్టులలో గుజరాత్ లోని కచ్ ప్రాంతంలో ఒక కొత్త రైలు మార్గం రానుంది. కర్ణాటక, తెలంగాణ, బీహార్, అస్సాంలలో మల్టీ-ట్రాకింగ్ పనులు ఉన్నాయి. గుజరాత్‌లోని కచ్ జిల్లాలోని దేశల్పర్ హాజిపిర్ లూనా, వాయోర్? లఖ్‌పత్ రైలు మార్గం మారుమూల ప్రాంతాలకు రైలు కనెక్టివిటీని అందిస్తుంది. రూ.2,526 కోట్ల అంచనా వేసిన ఈ ప్రాజెక్ట్గుజరాత్ లోని రైల్వే నెట్‌వర్క్‌కు 145 రూట్ కి.మీ, 164 ట్రాక్ కి.మీలుగా వస్తుంది. ఈ ప్రాజెక్టు మూడు సంవత్సరాలలో పూర్తవుతుందని భావిస్తున్నారు. ఇది ఉప్పు, సిమెంట్, బొగ్గు, క్లింకర్, బెంటోనైట్ రవాణాను సులభతరం చేయడమే కాకుండా, రాన్ ఆఫ్ కచ్, హరప్పా సైట్ ధోలావీరా,కోటేశ్వర్ ఆలయం, నారాయణ్ సరోవర్, లఖ్‌పత్ కోటల కు కనెక్టివిటీ పెంచడం ద్వారా పర్యాటకా నికి పెద్ద ఊపునిస్తుంది. మొత్తం 13 కొత్త స్టేషన్లు ఈ ప్రాజెక్టులో భాగంగా వస్తాయి. దీని వలన 866 గ్రామాలు, దాదాపు 16 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుంది.

ఇక కర్ణాటక-తెలంగా ణ రైల్వే కనెక్టివిటీని పెంచేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ రెండు రాష్ట్రాల్లో రూ.5,012 కోట్ల వ్యయంతో సికింద్రాబాద్ వాడి వరకు మూడో, నాల్గో లైన్ ప్రాజెక్టును కూడా మంత్రివర్గం ఆమోదిం చింది. ఈ 173 కి.మీ మార్గం ఐదు సంవత్సరాలలో పూర్తవుతుంది. బీహార్‌లో 53 కి.మీ. విస్తరించి రూ.,156 కోట్ల వ్యయంతో భాగల్పూర్‌జమాల్‌పూర్ మూడో లైన్ ప్రాజెక్ట్ మూడు సంవత్సరాల లో పూర్తవుతుంది. అస్సాంలో రూ.3,634కోట్ల వ్యయంతో 194 కి.మీ.లను కవర్ చేసే ఫుర్కేటింగ్ న్యూ టిన్సుకియా డబ్లింగ్ ప్రాజెక్ట్ నాలుగు

సంవత్సరాలలో పూర్తి చేయడానికి ప్లాన్ ఉంది. ఈ ప్రాజె క్టులు కలిసి భారతీయ రైల్వే నెట్‌వర్క్‌కు 565 రూట్ కిలోమీటర్లను కొత్తగా వస్తాయి. ఈ కొత్త ప్రాజెక్టులు రద్దీని తగ్గిస్తాయి, కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగు పరుస్తుంది. ప్రయా ణికుల, సరుకు రవాణా సేవలను మెరుగుపరు స్తుంది. ఇది బొగ్గు, సిమెంట్, ఉక్కు, కంటైనర్లు, ఎరువులు, పెట్రోలి యం ఉత్పత్తులు, వ్యవసాయ వస్తువులు, ఆటోమొబైల్స్ తరలింపుకు కూడా సపోర్ట్ చేస్తుంది.

# ఉపరాష్ట్రపతి ఎన్నికలపై బిఆర్ఎస్ అనాసక్తి



**ఎన్నికకు దూరంగా ఉండాలనేయోచనలో పార్టీ?**

**హైదరాబాద్,, తెలంగాణ దిశ :** ఉప రాష్ట్రపతి ఎన్నికల సమయం దదగ్గర పడుతున్నా విపక్ష బిఆర్ఎస్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కాంగ్రెస్, ఎన్‌డిఎ కూటమిలకు తాము దూరమని ఇప్పటికే కెటిఆర్ ప్రకటించారు. ఈ రెండింటి వల్ల ఒరిగిందేమీ లేదని అంటోంది. దీనిని బట్టి చూస్తుంటే ఉప రాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ నిర్ణయించినట్లు తెలుస్తుంది. ఎన్నికల్లో పాల్గొనడం వల్ల వచ్చే ఉపయోగం ఏమీ లేదని కెటిఆర్ గట్టిగానే వాదిస్తున్నారు. దీంతో వచ్చే నెల 9న జరుగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నకిలో ఎన్‌డిఎ అభ్య ర్థికి గానీ, విపక్షాల అభ్యర్థికి గానీ ఓటు వేయకుండా తటస్థంగా ఉండాలని పా ర్ట అధిష్టానం నిర్ణయించినట్లు సమాచారం. ఈ విషయంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్రా నికి సెప్టెంబర్ 9లోపు ఎవరు 2 లక్షల టన్నుల ఎరువులు తీసుకువస్తా రో ఆ పార్టీ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి బిఆర్ ఎస్ మద్దతు ఇస్తుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తేల్చి చెప్పారు. అయితే ఇప్పటివరకు కెటిఆర్ డిమాండ్ పై కాంగ్రెస్ పార్టీ కానీ, బిజెపి పార్టీ స్పందించలేదు. నిజానికి యూరియా సమస్య కేంద్ర ప్రభుత్వం చేతుల్లో ఉంటుంది. దీనికి కాంగ్రెస్‌తో పెద్దగా సంబంధం లేదు. అందువల్ల అధికార పార్టీ యూరియా సరఫరా చేస్తే బిజెపికి మద్దతు ఇచ్చే అవకాశం ఉంది. ఉపరాష్ట్రపతిగా ఉన్న జగదీప్ దన్‌ఖడ్ రాజీనామాతో ఇప్పుడు ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికలు జర గబోతున్నాయి. ఓటింగ్ విషయంలో బిఆర్ఎస్ వ్యూహం ఏంటనే విషయం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ ఎన్నికలో పార్లమెంట్ ఉభయ సభల సభ్యులే ఓటర్లు. బిఆర్ఎస్‌ఉకు లోక్‌సభలో ప్రాతినిధ్యం లేదు. ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీకి రాజ్యసభలో వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్ రావు, పార్థసారథి రెడ్డి, కె.ఆర్ సురేష్ రెడ్డిలు ఎంపీలుగా కొనసాగుతున్నారు. వీళ్లు ఎవరికి ఓటేస్తారనేది ఆసక్తికరంగా మారింది. 2022లో జరిగిన రాష్ట్రపతి ఎన్నికలలో ఎన్‌డిఎ కూటమి తరపున ద్రౌపది ముర్మ, ఇండియా కూటమి తరపున మాజీ కేంద్ర మంత్రి యశ్వంత్ సిన్హా పోటీ- చేయగా, అప్పుడు తెలంగాణ సిఎంగా ఉన్న కెసిఆర్ ఇండియా కూటమి అభ్యర్థి యశ్వంత్ సి న్హాకు మద్దతు ప్రకటించారు ప్రస్తుతం ఉప రాష్ట్రపతి ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో బిఆర్ఎస్ ఎలాంటి వైఖరిని తీసుకోబో తున్నారన్నది చర్చనీయాంశంగా మారిం ది. బిజెపిలో బిఆర్ఎస్ పార్టీని విలీనం చే సేందుకు ప్రయత్నాలు జరిగాయనే ప్రచా రం ఇటీ-వల విస్తృతంగా జరిగింది. ఇలాం టి సమయంలో ఎన్‌డిఎ అభ్యర్థికి మద్దతు ఇస్తే బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటే అనే అంటూ మరోసారి విలీన ప్రచారం తెర మీదికి వ చ్చే అవకాశం ఉంటుందని, ఒకవేళ విపక్షాల అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇస్తే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని సపోర్ట్ చేశారన్న ప్రచారం జరుగుతుందని పార్టీ అధి ష్టానం భావిస్తున్నట్లు- తెలుస్తోంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రాధాన్యతల కారణంగా ఎవరికి మద్దతు ఇచ్చినా సమస్య తలెత్తిందని, కాబట్టి ఉపరాష్ట్ర ఎన్నికలో తటస్థంగా ఉండడమే ఉత్తమం అని నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. కెటిఆర్ కూఆ తన సన్నిహితలు వద్ద ఇలాంటి వ్యాఖ్యలే చేశారని అంటున్నారు. అంతెందుకు బహిరంగంగా కూడా ఆయన ఇవే వ్యాఖ్యలు చేశారు. కాబట్టి ఉపరాష్ట్రపతి ఎన్నికకుదూరంగా ఉండడమే మంచిదనే అభిప్రాయంలో పార్టీ ఉంది.

# విశాఖలో గూగుల్ డేటా సెంటర్




విశాఖపట్టణం, తెలంగాణ దిశ : ప్రముఖ దిగ్గజ సంస్థ గూగుల్ ఇప్పుడు వైజాగ్‌లో నూ అడుగుపెట్టనుంది. సుమారు రూ.50 వేల కోట్ల పెట్టుబడితో 1 గిగావాట్ డేటా సెంటర్ విశాఖపట్నంలో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. అంతేనా.. ఆసియా ఖండంలోనే ఇది అతిపెద్ద హైపర్‌స్కేల్ డేటా సెంటర్ కానుంది. గూగుల్ సంస్థ అమెరికా వెలుపల ఏర్పాటు చేసే అతిపెద్ద కేంద్రానికి సైతం విశాఖ వేదిక కానుంది. ఈ మేరకు గూగుల్‌కు చెందిన ఇన్వెస్ట్ ఇండియా ఎక్స్‌లో వెల్లడించింది. గూగుల్ ప్రతిపాదన గేమ్ ఛేంజర్ కానుంది. ప్రపంచానికి డిజిటల్ హబ్‌గా దేశానికి గుర్తింపు వస్తుందని జాతీయ పెట్టుబడుల ప్రోత్సాహక, సమన్వయ సంస్థ ఇన్వెస్ట్ ఇండియా తన ప్రకటనలో పేర్కొంది. ఇన్వెస్ట్ ఇండియా ప్రకటనలో ఇప్పుడు యావత్ ప్రపంచం ఫోకస్ ఏపీపై నిలిచింది. గూగుల్ క్లౌడ్, సెర్చ్, యూట్యూబ్, ఏఐ వర్క్‌ల పర్యావరణ వ్యవస్థ బలోపేతం చేసేందుకు ఈ డేటా సెంటర్ ఉపయోగపడనుంది. అంతేకాకుండా పరిశ్రమలు, స్టార్టప్‌లు, ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా ఏఐ సేవలను అందుబాటులోకి తీసుకురానుంది. విశాఖలో త్వరలో ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్.. దేశానికి చెందిన మొత్తం డేటా నిల్వ చేయనుంది. దీనివల్ల ఉగ్రమూక చేతిలోకి విలువైన డేటా చేరే అవకాశం తప్పుతుంది. అంతర్జాతీయ బ్యాండ్‌విడ్త్‌ను పెంచేందుకు 3 సబ్ మెరైన్ కేబుల్స్‌కు సరిపడా ల్యాండింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసి డేటా సెంటర్‌ను అనుసంధానిస్తుంది. ముంబయిలో గూగుల్‌కు చెందిన పియరింగ్, క్యాచీ సర్వర్లు ఉన్నాయి. అక్కడి నుంచి సముద్ర మార్గంలో కేబుల్ తీసుకోవడం సులువు అవుతుంది. డార్క్ ఫైబర్ ద్వారా తక్కువ ఖర్చుతో తీసుకోవాలని ప్రణాళికలు వేస్తున్నారు. డేటా సెంటర్ కూలింగ్ కోసం పెద్దఎత్తున నీరు అవసరం అవుతుంది. అందుకే డేటా సెంటర్ ఏర్పాటు కోసం గూగుల్ విశాఖ సముద్ర తీరాన్ని ఎంపిక చేసుకుంది. పైగా ఐటీ రంగంలో రూ.2 కోట్ల పెట్టుబడి పెడితే ఒకరికి ఉపాధి లభిస్తుందని అంచనా. ఆ లెక్కన గూగుల్ సంస్థ పెట్టే సుమారు రూ.50 వేల కోట్ల పెట్టుబడుల ఆధారంగా రాష్ట్రంలోని సుమారు 25 వేల మంది నిరుద్యోగులకు దశలవారీగా ప్రత్యక్ష ఉపాధి అవకాశం లభించనుంది. ఇక పరోక్షంగా మరో 50 వేల మందికి ఉపాధి లభించనుంది. అంతేకాకుండా డేటా సెంటర్ కోసం పునరుత్పాదక విద్యుత్‌ను వినియోగించాలని గూగుల్ నిర్ణయించింది. ఆ విద్యుత్ ప్రాజెక్టుల కోసం సుమారు రూ.20 వేల కోట్లు గూగుల్ ఖర్చు చేయనుంది. సముద్ర తీరం వెంట చిన్న హైడ్రో ప్రాజెక్టులు ఏర్పాటు చేసి, వాటి ద్వారా వచ్చే విద్యుత్‌ను గూగుల్ వినియోగించుకోనుంది.

# ఉద్యోగ విరమణ పొందనున్న అధికారులకు, ఉద్యోగికి ఘన సన్మానం




కమాన్ పూర్, తెలంగాణ దిశ : సింగరేణి సంస్థ ఆర్ జి త్రీ జి.ఎం.కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉద్యోగ విరమణ పొందనున్న పర్చేఎస్ విభాగం డిజిఎం పి.డి.సుధాకర్, ఆర్.జి-3 జిఎం విభాగం జూనియర్ ఆఫీసర్ అడ్మినిస్ట్రేషన్ మిర్యాల రాజిరెడ్డి, అసిస్టెంట్ సూపరిండెంట్ డి.శ్రీనివాసవర్మ లను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, తోపాటు అధికారులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జి.ఎంలు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో పనిచేసిన వీరు సంస్థ పట్ల విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రాతినిధ్య సంఘం ప్రతినిధి రవికుమార్, అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్.వెంకటరమణ, ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఎస్వోటుజిఎంలు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ బాను ప్రసాద్ రావు, విభాగధిప తులు బి.వి.సత్య నారాయణ, బి.సుదర్శనం, కె.చంద్రశేఖర్, సి.జె. సురేఖ, నాగేశ్వరరావు, ఆర్.రాజేశ్వరి, మేఘన, తోపాటు ఇతర విభా గాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# నీతివంతుడైన శ్రీధర్ బాబు పై నిందలు వేస్తే ఖబర్దార్.



**కమాన్ పూర్, తెలంగాణ దిశ :** మంథని ప్రజల ఆరాధ్య దైవమైన నీతిమంతుడైన మంత్రి శ్రీధర్ బాబు పై నిందలు వేస్తే పుట్టమధు ఖబర్దార్ అని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ కమాన్ పూర్ సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు హెచ్చరించారు. ఈ మేరకు కమాన్ పూర్ మండల కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పుట్ట మధు అవగాహన రాహిత్యం గా మాట్లాడడం విడ్డూరంగా ఉందని దొంగ అంటే దొంగల ఉందని పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబును ఆబాస్ పాలు చేస్తే ప్రజలు ఊరుకోరని ఆయన ఆరుసార్లు మంథని నుండి ఎమ్మెల్యేగా గెల్పొంది ప్రాతినిధ్యం వహించాడు అని మీకు ఒకే ఒకసారి అవకాశం ఇస్తే దాన్ని బంగారు బాతు గుడ్డులా వాడుకున్నావని అన్నారు. ఈ వ్యవహారం చూస్తే చదువురాని సన్యాసులు ఎలా మాట్లాడుతారో అర్థం అవుతుందని అన్నారు. ఎల్లంపల్లి నుండి ఏడు క్యూసెక్కుల నీరును బయటికి పంపించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే కమాన్ పూర్ స్థానిక నాయకులు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏదో లబ్ధి పొందాలని చూస్తున్నారని వారికి ప్రజలు మద్దతు పలికే ప్రసక్తే లేదని అన్నారు. కమాన్ పూర్ సింగల్ విండో ద్వారా 5945 బస్తాలు రైతులకు అందించడం జరిగిందని ఈనాడు కూడా కమాన్ పూర్ లో యూరియా కొరత లేదని పేర్కొన్నారు. ఒకప్పుడు కిరాయి ఇండ్లలో ఉన్న నీకు రాజగృహ ఎక్కడ నుంచి వచ్చిందని ప్రశ్నించారు. అవినీతికి ప్రేమేయం ఇవ్వకుండా నీతి న్యాయంగా ప్రజలకు చేరువైన శ్రీధర్ బాబు పై ఎటువంటి ఆరోపణలు చేస్తే ప్రజలే తరిమి కొడతారని హెచ్చరించారు. మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్, సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, , మల్యాల తిరుపతి, అబ్దుల్ రఫీక్, కిషన్ రెడ్డి, అంబీర్ శ్రీనివాస్, గడప కృష్ణమూర్తి,, తీగల రాజయ్య, మల్యాల మహేష్, నాగునూరి నర్సయ్య, చాట్ల రాజమల్లు, గెల్లు లింగయ్య, బంగారి రమేష్,చాట్ల గట్టయ్య, బంగారి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# కమాన్ పూర్ గడ్డపై గులాబీ సత్తా చాటాలి



కమాన్ పూర్, తెలంగాణ దిశ : కమాన్ పూర్ మండలం సిద్దిపల్లె గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు సమావేశం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం బిఆర్ఎ స్ పార్టీ నాయకులు మాట్లాడు తూ, బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తుశారు, సిద్దిపల్లె గ్రామం లో ఒర్రె (వాగు)తో పొలాలకు రాకపోకలు లేక, రైతులు ఇబ్బంది పడుతున్న తిరును అప్పుడున్న బిఆర్ఎస్ ప్రభుత్వం, అధికారంలో బిసి బిడ్డ పుట్ట మధు గారి దృష్టికి తీసుకెళ్లగా వాగు పై కల్వర్ట్ కట్టించి రైతులు సాఫిగా వెళ్ళివచ్చేలా ఇబ్బందులను తొలగించిన ఘనత పుట్ట మధు దేనని గుర్తు చేసారు. ఇలా చెప్పుకుం టూ పోతేరోడ్లు కావచ్చు, భవనాలు కావచ్చు, కమ్యూనిటీ హాల్స్ కావచ్చు, తన తల్లి పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ పేరుతో సిద్దిపల్లె లో కావచ్చు, కమాన్ పూర్ మండలంలో, మంథని నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యమాలు చేసారని గుర్తుశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఇస్తామన్నా 6 గ్యారంటీ లు రెండు సంవత్సరాలు కావస్తున్న 6గ్యారంటీ అమలు చేసిందిలేదన్నా రు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి కుంటుపడి పోయిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తుచేయాలనీ, కాంగ్రెస్ నాయకులు అమలు గాని 6గ్యారంటీలు ఇచ్చి, 420 హామీలు ఇచ్చి మోసం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ తాటికొండ శంకర్, కమాన్ పూర్ మండల మాజీ జెడ్పిటిసి మేకల సంపత్ యాదవ్, కమాన్ పూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీ మల్లు, కమాన్ పూర్ మాజీ వైస్ ఎంపీపీలు ఉప్పరి శ్రీనివాస్, కొట్టె భూమయ్య, పెంచికల్ పేట్ మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మాజీ ఉప సర్పంచులు జాబు సతీష్, పోల్దాసరి సాయికుమార్, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కుందారపు సత్యం, దండే కిషన్, చిగురు భూమయ్య, కొయ్యడ రవి, ఎద్దు రాజయ్య, బిఆర్ఎస్ నాయకులు పల్లె నారాయణ, జాబు శ్రీనివాస్, బొద్దుపల్లి సతీష్, ఆకుల కుమార్, ఎరుకల నంబయ్య, తోడేటి రవి, ఆకనపల్లి సుధాకర్, ఎలాబోయిన రాం మూర్తి, రెడ్డి రాజానర్సు, తోట రాజ్ కుమార్, బొద్దుపల్లి సదయ్య, సుంచు రవి, కుందారపు మహేష్, మాటేటి వెంకటేశం, తాటికొండ హరీష్, మాటేటి కుమార్, నామని రాజలిం గం, నామని స్వామి, ఎలివాక మల్లయ్య లు పాల్గొన్నారు

# కొత్త స్థానంలో నూతన ఉత్సాహంతో పని చేసి వంద శాతం లక్ష్యాలను సాధించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**
**విజయవంతంగా జరిగిన 148 సెర్ప్ ఉద్యోగుల బదిలీ**
**సెర్ప్ ఉద్యోగుల బదిలీ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్**





**ఖమ్మం, తెలంగాణ దిశ :** కొత్త స్థానంలో నూతన ఉత్సాహంతో పని చేసి వంద శాతం లక్ష్యాలను సాధించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, స్థానిక టి.టి.డి.సి. భవనంలో జరిగిన సెర్ప్ ఉద్యోగుల బదిలీ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీజ మాట్లాడుతూ సెర్ప్ ముఖ్య కార్యనిర్వహణాధికారి మార్గదర్శకాలు, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఖమ్మం జిల్లాలో సెర్ప్ ఉద్యోగుల బదిలీలు విజయవం తంగా పూర్తి చేసామని అన్నారు. జిల్లాలో 94 మంది యల్ 2, పది మంది యల్ 1, 44 మంది యం.యస్.సి.సి మొత్తం 148 మంది సెర్ప్ ఉద్యోగులను వారు కోరుకున్న స్థానంలో సీనియారిటీ బట్టి కౌన్సిలింగ్ ద్వారా బదిలీ చేయడం జరిగిందని అన్నారు. సెర్ప్ ఉద్యోగులు నూతన స్థానంలో ఉత్సాహంతో పనిచేసి వారికి కేటాయించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్. సన్యాసయ్య, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారిణి ఆర్. జయశ్రీ, డిపిఎం, ఏపీఎంలు, సెర్ప్ ఉద్యోగులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదు



కమాన్ పూర్, తెలంగాణ దిశ : ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి విరమణ తప్పదని కమాన్ పూర్ ఎంఈఓ ఇల్లందుల విజయ్ కుమార్ అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రఅందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమాన్ పూర్ లో పనిచేస్తున్న సంతి నంబయ్య సోషల్ స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగ విరమణ పొందినారులి.... పాఠశాల ఆవరణలో వీడ్కోలు సమావేశ ము అత్యంత ఘనంగా నిర్వహించారు.. దీనికి సన్మాన గ్రహీత నం బయ్య కుటుంబ సభ్యులు బంధుమిత్రులు సహచరులు... పెద్ద సంఖ్యలో హాజరైనారు... సభకు అధ్యక్షత వహించినటువంటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి ఇల్లందుల విజయ్ కుమార్ మాట్లాడుతూ, ఉద్యోగ విరమణ ఉద్యోగి జీవితంలో తప్పనిసరి అని,, కష్టపడి పనిచేసే మనస్తత్వం నిరాడంబరుడు
నంబయ్యరిటైర్ కావడం బాధగా ఉందనిలి, వారిభావి జీవితం సుఖ సంతోషాలతో గడపాలని కోరారు... శాలువా, మెమొంటో, సన్మాన పత్రంతో ఘనంగా సత్కరించారు.... పాఠశాలలో పరిమళాదేవిని ఉపాధ్యాయురాలు పదవి విరమణ చేశారు.
30 సంవత్సరాలుగా ఆమె ఉపాధ్యాయులుగా ఉండి ఎందరో విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉర్దూ మీడియం ప్రధానోపాధ్యాయురాలు, మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, రాజేశ్వరరావు, సతీష్, రజనీ వందన, రజిత కుమారి, భరత్ కుమార్ శంకర్, మల్లేశ్వరరావు రమేష్, కలిక్, జరిగిన కార్యక్రమంలో వనమా రామచంద్రరావు మాజీ సర్పంచ్ కటకం రవీందర్, కుందారపు బాపు, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్మాజీ ఉపసర్పంచ్ గుమ్మడి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా బ్లాక్ మార్కెట్లో అమ్మితే కఠిన చర్యలు



కమాన్ పూర్, తెలంగాణ దిశ : యూరియాను బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే కఠిన చర్యలు తప్పవని విజిలెన్స్, ఇన్ఫోసిమెంట్ సీఐ వరుణ్ ప్రసాద్ హెచ్చరించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో విజిలెన్స్ అండ్ ఇన్ఫోర్స్మెంట్ కరీంనగర్ ఆధ్వర్యంలో ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగింది .ఇట్టి తనిఖీల యందు స్టాక్ రిజిస్టర్స్, భౌతికంగా నిల్వ ఉన్న బస్తాల సంఖ్య మరియు ఈపాస్ మెషిన్ అమ్మకాలను పరిశీలించడం జరిగింది,ఇట్టి తనిఖీలలోఉద్దేశపూర్వక ంగా కృత్రిమ కొరత సృష్టించిన బ్లాక్ మార్కెటింగ్ నిర్వహించిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ వరుణ్ ప్రసాద్ హెచ్చరించారు. నేడు యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తు న్నారని రైతులు తమకు అవసరమైనంత యూరియా మాత్రమే తీసుకెళ్లాలని ఆధారంగా తీసుకెళ్లి ఇండ్లలో పెట్టకూడదని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ వరుణ్ ప్రసాద్ , మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, ఏ ఈ శ్రీకాంత్ , హెడ్ కానిస్టేబుల్ నారాయణ, కానిస్టేబుల్ అశోక్ పాల్గొన్నారు.

# మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాలి

**మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నగంటి మల్లయ్య**




జమ్మికుంట, తెలంగాణ దిశ : మున్నూరు కాపులు ఆర్థికంగా, సామాజికంగా, విద్యా, ఉద్యోగ పరంగా, రాజకీయంగా ఎదగాలని మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నగంటి మల్లయ్య, అన్నారు. స్థానిక మండల కేంద్రంలో నియోజకవర్గ మున్నూరు కాపు ప్రతినిధులతో సమావేశములో మున్నూరు కాపు పట్టణ అధ్యక్షుడు ఏబూసి శ్రీనివాస్, అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సభ్యత్వ నమోదు పుస్తకాలను ఆ సంఘ నియోజకవర్గ ఇన్చార్జ్ ముప్పిడి సునీల్, అందజేశారు. ఈ సందర్భంగా పొన్నగంటి మల్లయ్య మాట్లాడారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల అధ్యక్షులు తమ మండలం లోని అన్ని గ్రామాల మున్నూరు కాపు కుల పెద్దలను సమన్వయం చేసుకుంటూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సీనియర్ నాయకులు ఆకుల రాజేందర్, సాయిని రవి, ప్రధాన కార్యదర్శి ఎడ్ల రాజేందర్, పొన్నగంటి రవికుమార్, ఇల్లంతకుంట మండల అధ్యక్షులు అప్పాల రమేష్, వీణవంక మండల అధ్యక్షులు పురం శెట్టి చేరాలు, హుజురాబాద్ మండల అధ్యక్షులు ఆకుల సదానందం, రాష్ట్ర నాయకులు కూరగాయల తిరుపతి, పొన్నగంటి విష్ణు ,కందుల సందీప్ తదితరులు పాల్గొన్నారు...

# ప్రభుత్వం విద్యతో పాటు క్రీడలకు సైతం ప్రాధాన్యత కల్పిస్తుంది: ఎమ్మెల్యే గండ్ర




జయశంకర్ భూపాలపల్లి, తెలంగాణ దిశ : క్రీడలు ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుం డా,శారీరక దృఢత్వానికి దోహదపడతాయని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. ఐడిఓసి కార్యాల యలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగాపాల్గొన్నారు. ఈ సందర్భంగా మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటా నికిపూల మాలలు వేసి నివాళులు అర్పించి, ఆయన మాట్లాడుతూ దేశానికి గర్వకారణమైన హాకీ ఆటగాడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని దేశ వ్యాప్తంగా జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకు ంటమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ప్రభుత్వం విద్యతో పాటు క్రీడలకు సైతం ప్రాధాన్యత కల్పిస్తూ క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేస్తుందని అన్నారు. క్రీడలను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం అన్ని జిల్లా కేంద్రాలలో క్రీడా మైదానాల ఏర్పాటు మొదలు పెట్టడం జరిగిందని అన్నారు. యువత మత్తు పదార్థాలకు ఇతర వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబరచాలని సూచి ంచారు. జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం నిర్మాణానికి 6 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. మండల కేంద్రాలలో కూడా క్రీడా మైదానాల ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. క్రీడాకారులు క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు తద్వారా మన రాష్ట్టానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతరం క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు, క్రీడాభిమానులకు జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు.

# పాక్ క్రికెటర్‌తో తమన్నా పెళ్లి..?



మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా పెళ్లి గురించి ఇటీవల అనేక ప్రచారాలు నెట్టింట హల్‌చల్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో తన పెళ్లి గురించి వస్తున్న పుకార్లపై స్పందించారు తమన్నా. మూడు పదుల వయసు దాటినా ఇంకా వివాహ బంధంలోకి అడుగుపెట్టని తమన్నా, పలువురిని వివాహం చేసుకోబోతుందని సోషల్ మీడియాలో జోరుగా వార్తలు వచ్చాయి. గత కొంతకాలంగా పాక్ మాజీ క్రికెటర్ అబ్దుల్ రజాక్‌ని పెళ్లి చేసుకోబోతున్నట్టు ప్రచారం జరగగా, తాజాగా ఈ రూమర్స్‌పై ఆమె స్పష్టత ఇచ్చారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన తమన్నా సోషల్ మీడియాలో ఇలాంటి గాసిప్స్ ఎలా పుట్టుకొస్తాయో తెలియదు. గతంలో ఒకసారి జ్యువెల్లరీ షాపు ఓపెనింగ్ కోసం అబ్దుల్ రజాక్‌తో కలిసి వెళ్లాను. అంతే కానీ మాకు ఎటువంటి వ్యక్తిగత సంబంధం లేదు.ఒక పబ్లిక్ ఈవెంట్‌లో కలిసి కనిపించినంత మాత్రాన పెళ్లి రూమర్స్ రావడం ఆశ్చర్యంగా ఉంది అని తెలిపారు తమన్నా. అలాగే ఒకప్పుడు విరాట్ కోహ్లీతో డేటింగ్ చేసారన్న వార్తల గురించి కూడా మాట్లాడుతూ.. ఒక్కసారి మాత్రమే నేను విరాట్‌ను కలిసాను. ఆ క్షణమే అనేక రూమర్లు వచ్చాయి. ఆ టైంలో మానసికంగా చాలా ఇబ్బంది పడ్డాను. నిజానికి అప్పటి తరువాత మళ్లీ విరాట్‌ను కలిసే అవకాశమే రాలేదు అని తెలిపారు.

# సినిమా..

## జోరుగా సినిమాల షూటింగులు





తెలుగు చిత్ర పరిశ్రమకు కేరాఫ్‌గా చెప్పబడే హైదరాబాద్‌లో నటీనటులతో పాటు సాంకేతిక నిపుణులు నివాసం ఉంటుంటారు. (ఇతర భాషల వాళ్ళు కూడా కొంతమంది). విశాఖపట్టణం, విజయవాడ, తిరుపతి వంటి ప్రాంతాల్లో ఇటీవల షూటింగ్‌లు కొనసాగుతున్నాయి. సినిమా షూటింగ్‌లకు అనువైన స్టూడియోలు హైదరాబాద్‌తో పాటుగా దాని పరిసర ప్రాంతాల్లోనూ పెద్దఎత్తున ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లో ప్రత్యేకమైన సెట్టింగులు వేసి నిర్మాతలు చిత్రీకరణలు జరుపుతుంటారు. రాబోయేకాలంలో వినాయక చవితి, దసరా, దీపావళి, క్రిస్మస్ వంటి పండుగలు ఉన్నాయి. ఆయా సినిమాల విడుదలను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం ఎక్కువగా హైదరాబాద్‌లోనూ, దాని పరిసర ప్రాంతాల్లోనూ సినిమా షూటింగ్‌లు పెద్దఎత్తున కొనసాగు తున్నాయి. ఎన్టీఆర్, రామ్‌చరణ్, ప్రభాస్, పవన్ కల్యాణ్, నాగచైతన్య, రామ్ పోతినేని, విజరు సేతుపతి, సాయిదుర్గా తేజ్, తేజా సజ్జా, అఖిల్ అక్కినేని, సిద్ధు జొన్నలగడ్డ వంటి పలువురు కథానాయకుల సినిమాల షూటింగ్‌లు గత కొన్ని రోజులుగా జోరుగా సాగుతున్నాయి.

యాక్షన్ సన్నివేశాల్లో 'ఉస్తాద్ భగత్‌సింగ్': హరిహర వీరమల్లు సినిమా తర్వాత పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్'. 'గబ్బర్‌సింగ్' (2012) తర్వాత ఈ హిట్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రమిదే. శ్రీలీల, రాశీ ఖన్నా కథానాయికలు. మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్ నిర్మిస్తున్నారు. పవన్‌కళ్యాణ్ పోలీసాఫీసర్ పాత్రలో నటిస్తున్నారు. క్లైమాక్స్‌లో భాగంగా కీలక సన్నివేనబకాంత మాస్టర్ పర్యవేక్షణలో అల్యూమినియం ఫ్యాక్టరీలో యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరించారు.

రామోజీ ఫిల్మ్‌సిటీలో 'డాగన్': 'దేవర' వంటి హిట్ సినిమా తర్వాత ఎన్టీఆర్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'ఎన్టీఆర్ నీల్' (వర్కింగ్ టైటిల్). 'కేజీఎఫ్, సలార్' చిత్రాల ఫేమ్ ప్రశాంత్‌నీల్ దర్శకత్వం వహిస్తున్నారు. గుల్షన్‌కుమార్, భూషణ్‌కుమార్‌బీ టి. సిరీస్ ఫిల్మ్స్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్స్ కల్యాణ్‌రామ్ నందమూరి, నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి, హరికృష్ణ కొసరాజు నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి 'డ్రాగన్' అనే టైటిల్ పరిశీలనలో ఉంది. ఈ సినిమా చిత్రీకరణ రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగు తోంది. పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా వచ్చే ఏడాది జూన్ 25న విడుదలకానుంది.


పీపుల్స్ మీడియా స్టూడియోలో 'రాజా సాబ్': 'బాహుబలి' సినిమా తర్వాత ప్రభాస్ నటిస్తున్న చిత్రం 'రాజా సాబ్'. మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో మాళవికా మోహనన్, నిధి అగర్వాల్ కథానాయికలు. టిజి విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ హైదరాబాద్ సమీపంలోని అజీజ్ నగర్‌లో పీపుల్స్ మీడియా స్టూడియోలో జరుగుతోంది. ప్రభాస్‌తో పాటు ఇతర తారాగణంపై ముఖ్యమైన సన్నివేశాలను దర్శకుడు మారుతి చిత్రీకరిస్తున్నారు. చిత్రంలో ప్రభాస్ తండ్రీ కొడుకులుగా ద్విపాత్రాభినయం చేస్తున్నారు. బాలీవుడ్ నటుడు సంజరుదత్ తాత పాత్ర పోషిస్తున్నారు. కీలక సన్నివేశాలు మినహా దాదాపుగా సినిమా షూటింగ్‌ను మారుతి పూర్తిచేశారు. డిసెంబరు 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు యూనిట్ ప్రకటించింది. శంకరపల్లిలో పెద్ది: రామ్‌చరణ్ కథానాయకుడిగా రూపొందుతోన్న తాజా చిత్రం 'పెద్ది'. తొలి సినిమా 'ఉప్పెన'తో(2021) బ్లాక్‌బస్టర్ అందుకున్న బుచ్చిబాబు సానా 'పెద్ది'కి దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ కథానాయిక. శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. విలేజ్ స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతోన్న ఈ సినిమా తాజా షెడ్యూల్ హైదరాబాద్ సమీపంలోని శంకరపల్లిలో జరుగుతోంది. రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా 2026 మార్చి 27న విడుదల కానుంది.

# 'ఉస్తాద్ భగత్ సింగ్' నుండి కొత్త అప్‌డేట్..!




ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తను కమిటైన సినిమాలని శరవేగంగా పూర్తి చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే హరిహర వీరమల్లు షూటింగ్ పూర్తి చేసి ఇటీవల ఆ చిత్రం విడుదల కూడా చేశారు. ఇక పవన్ నటించిన మరో చిత్రం ఓజీ కూడా షూటింగ్ పూర్తి చేసుకొని రిలీజ్‌కి రెడీగా ఉంది. సెప్టెంబర్ 25న ఈ చిత్రం విడుదల కానున్నట్టు తెలుస్తుంది. ఇక పవన్ నటిస్తున్న లేటెస్ట్ చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. ఈ మూవీ కూడా సక్సెస్ ఫుల్‌గా షూటింగ్ పూర్తి చేసుకుంది. ఇన్నాళ్లు రాజకీయాల కారణంగా సినిమా షూటింగ్ లను పక్కన పెట్టిన ఆయన ఇప్పుడు వరుసగా కమిట్ అయిన సినిమాలను ఫినిష్ చేస్తున్నారు.కొద్ది రోజుల క్రితం హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో మొదలైన ఓ పాట షూటింగ్ తాజాగా ముగిసింది. ఈ షెడ్యూల్ పూర్తవడంతో సినిమాకు సంబంధించిన కీలక దశ పూర్తయినట్లైంది. ఈ సందర్భంగా దర్శకుడు హరీష్ శంకర్ పవన్ కళ్యాణ్‌తో దిగిన ఓ పవర్‌ఫుల్ ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఇందులో పవన్ కళ్యాణ్ యాక్షన్ మోడ్‌లో కనిపిస్తుండగా, ఈ పిక్ ఎంతగానో ఆకట్టుకుంటుంది. పవన్ గెటప్‌కి ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. ఈ లుక్‌కి సంబంధించిన క్రెడిట్ హరీష్ శంకర్‌కే ఇవ్వాల్సిందేనంటూ కామెంట్లు వస్తున్నాయి. అయితే మాటిస్తే నిలబెట్టుకోడం , మాట మీదే..నిలబడ్డం, మీరు పక్కనుంటే , కరెంటు పాకినట్టే అంటూ హరీష్ ఇచ్చిన క్యాప్షన్ మరోసారి పవన్‌పై తనకున్న అభిమానాన్ని తెలియజేసింది. పవన్ కళ్యాణ్ ఇచ్చిన సపోర్ట్ వలన ఈ షెడ్యూల్ త్వరగా పూర్తైందని హరీష్ శంకర్ అన్నారు. ఈ రోజుని జీవితంలో ఎప్పటికీ మరిచిపోలేనని తెలిపారు. పవన్ ఎనర్జీ సినిమాకి మరింత పవర్ ఇచ్చింది. మాకు సపోర్ట్ ఇచ్చినందుకు ధన్యవాదాలు అంటూ హరీష్ శంకర్ ట్వీట్ చేశారు. ఇటీవలే హీరోయిన్ రాశీఖన్నా సెట్లో జాయిన్ అయ్యారు. మరో హీరోయిన్ శ్రీలీల పాత్ర కూడా ఇందులో కథానాయికగా నటిస్తుంది. సంగీత దర్శకుడు దేవీ శ్రీ ప్రసాద్ చిత్రానికి స్వరాలు సమకూరుస్తుండగా, త్వరలో మరో పాట విడుదల అయ్యే అవకాశం ఉంది. దీనితో హైప్ మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది గ్రాండ్ రిలీజ్‌కి ప్లాన్ అవుతోంది. మరోవైపు ఇటీవల విడుదలైన ఓజీ సినిమా పాటకు వస్తున్న రెస్పాన్స్ కూడా పవన్ ఫ్యాన్స్ ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తోంది. ఇది పవన్ కళ్యాణ్ అభిమానులకి ఫెస్టివల్ సీజన్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. రాబోయే రోజుల్లో మరిన్ని అప్‌డేట్లు, సర్‌ప్రైజ్‌ల కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు...

# విశ్వంభరలో.. చందమామ..



టాలీవుడ్‌లో మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా వస్తున్న విజువల్ వండర్ విశ్వంభర సినిమా పట్ల అభిమానుల్లో, సినీ వర్గాల్లో భారీ ఆసక్తి నెలకొంది. సోషియో ఫాంటసీ జోనర్‌లో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌ని యంగ్ డైరెక్టర్ వశిష్ట తెరకెక్కిస్తుండగా, యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. మెగాస్టార్ సరసన త్రిష ప్రధాన కథానాయికగా కనిపించనుండగా, కన్నడ బ్యూటీ ఆశికా రంగనాథ్, కునాల్ కపూర్, ఇతరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. పాజిటివ్ ఎనర్జీ ఇచ్చిన నెగిటివ్ రోల్ ఇప్పుడు చిత్ర బృందం ఆశికా రంగనాథ్ పుట్టినరోజు సందర్భంగా స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. ఈ పోస్టర్‌లో ఆశికా రంగనాథ్ సంప్రదాయ దుస్తుల్లో, చందమామ లాంటి మెరుపుతో అందంగా కనిపించారు. నెక్లెస్ చేతికి గాజులు, నుదుటి బొట్టు.. మొత్తం లుక్ ఆకర్షణీయంగా, కలర్‌ఫుల్‌గా ఉండటంతో ఈ క్యారెక్టర్‌పై ఇంట్రెస్ట్ పెరిగింది. ఆమె గ్లామర్ యాంగిల్‌ని హైలైట్ చేస్తూ రూపొందించిన పోస్టర్‌కు సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ వస్తోంది. మెగా ఫ్యాన్స్ తో పాటు సాధారణ ఆడియన్స్ కూడా ఆశికా కొత్త లుక్‌పై పాజిటివ్ కామెంట్లు చేస్తున్నారు.

# 'దేవర 2' సెట్స్ మీదకి అప్పుడేనా...!



నందమూరి తారక్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'దేవర 2' చిత్రంపై ఓ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ వెలువ డింది. ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న 'డ్రాగన్' సినిమా షూటింగ్ పూర్తికాగానే, 'దేవర 2' సెట్స్‌పైకి వెళ్లేందుకు సిద్ధమవుతు న్నట్లు సమాచారం. దేవర చిత్రం విడుదలై మంచి విజయాన్ని నమోదు చేసుకున్న విషయం తెలిసిందే. దీంతో ఈ మూవీ పార్ట్ 2కి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ ప్రీ-ప్రొడక్షన్ పనుల్లో ప్రస్తుతం దర్శకుడు కొరటాల శివ తీరిక లేకుండా గడుపుతున్నట్లు తెలుస్తుంది. సోషల్ మీడియాలో వైరల్ వస్తున్న వార్తల ప్రకారం 'దేవర 2' షూటిం గ్ వచ్చే ఏడాది జనవరి లేదా ఫిబ్రవరిలో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. మొదటిభాగం హిట్ అయిననేపథ్యంలో, రెండో భాగం కూడా అంతే స్థాయిలో అలరిస్తుందని అభిమానులు నమ్మకంతో ఉన్నారు. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా తారక్ కెరీర్‌లోనే మరో మైలురాయిగా నిలవాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215